

# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





మత్స్యకారులకు అండగా నిలిచేది
### కూటమి ప్రభుత్వమే
- మంత్రి కొల్లు రవీంద్ర

6

## కూటమి ప్రభుత్వం రాకతో
# మత్స్యకారుల దశ తిరిగింది

- ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేరుస్తున్నా..
- వేట నిషేధ సమయంలో రూ.20,000 ఆర్థిక సాయం
- రూ.259 కోట్లతో పథకాన్ని అమలు చేస్తున్నాం
- 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ది
- గత పాలకుడిలా నేను బటన్ నొక్కను
- మిమ్మల్ని కలిస్తేనే సమస్యలు తెలుస్తాయి...
- ఎచ్చెర్లలో స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తా
- సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ
- బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో..' పథకం ప్రారంభం

2




## మీకు నేనున్నా..



- మత్స్యకారుల జీవితాలు వృద్ధిలోకి తెస్తా
- సమస్యలు నేరుగా వినాలనే మీవద్దకొచ్చా
- త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి
- ఐస్ ఫ్యాక్టరీ సహా ఇతర సదుపాయాల కల్పన
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ
- బుడగట్లపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి

4

## స్వర్ణాంధ్ర సాధనలో విశాఖ గేమ్ ఛేంజర్



- పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలకు శాశ్వత విముక్తి
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనే నా అభిమతం, ఆకాంక్ష
- వికసిత్ భారత్ విధానాలను పాటిస్తే 2047 నాటికి మనమే టాప్
- ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- ఎయిమ్స్‌కు దీటుగా సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతామని హామీ
- విజ్ఞానానికి సాంకేతిక తోడైతే వైద్యరంగంలో మరిన్ని విప్లవాలు సృష్టించవచ్చని ఉద్ఘాటన

5

## మాది చేతల ప్రభుత్వం

- మత్స్యకారులకు ఇది పండుగ రోజు
- మత్స్యకార భృతి పంపిణీ సభలో మంత్రి నిమ్మల

9



## చేపల చెరువు సాగు అడ్డుకుంటున్నారు



- సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై ఫిర్యాదు
- బినామీని పెట్టుకుని దౌర్జన్యం చేయిస్తున్నారు
- 30 మంది రైతులను ఇబ్బంది పెడుతున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో రైతుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

8

## బిగ్‌బాస్ కుటుంబం కటకటాల్లోకే...

- లిక్కర్ స్కామ్ లోకల్ కాదు..ఇంటర్నేషనల్
- అధికారిక సేల్ తగ్గించి వేల కోట్లు దోచారు
- రూ.10 వేల కోట్లకు పైనే కుంభకోణం
- ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి

7



గంగపుత్రులకు
## సీఎం చంద్రబాబు చేయూత

- వేట నిషేధభృతి రూ.20 వేలకు పెంపు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

6



కర్మయోగి అమలులో
## టాప్ 5లో ఆంధ్రప్రదేశ్

- ఉద్యోగులకు డిజిటల్ శిక్షణలో పురోగతి
- స్వర్ణాంధ్ర 2047 నిర్మాణంలో మార్గదర్శకం

7




# కూటమి ప్రభుత్వం రాకతో
# మత్స్యకారుల దశ తిరిగింది

- ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేరుస్తున్నా..
- వేట నిషేధ సమయంలో రూ.20,000 ఆర్థిక సాయం
- రూ.259 కోట్లతో పథకాన్ని అమలు చేస్తున్నాం
- 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి
- గత పాలకుడిలా నేను బటన్ నొక్కను
- మిమ్మల్ని కలిస్తేనే సమస్యలు తెలుస్తాయి...
- ఎచ్చెర్లలో స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తా
- సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ
- బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో..' పథకం ప్రారంభం

ఎచ్చెర్ల- బుడగట్లపాలెం (చైతన్య రథం): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి.. విడుదల చేశామని, దీనివల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. గత పాలకుడిలా తానూ బటన్ నొక్కొచ్చని, కానీ అలా చేయడంకంటే ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకోవడమే తన విధానమన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే తన ధ్యేయమని వివరిస్తూ.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో 'మత్స్యకార సేవలో..' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. మత్స్యకారులు తురాడ అప్పన్న, అలుపల్లి తవితాయ కుటుంబాలకు చెరో రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

'మత్స్యకారుల కష్టాలు నాకు తెలుసు. జాలర్లు ప్రాణాలను ఫణంపెట్టి సముద్రంలో వేటకు వెళ్లడం,



వారు తిరిగి వచ్చే వరకూ ఆడబిడ్డలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎదురుచూడటం నేను స్వయంగా చూశాను. కొందరు బోట్లను కొని మీ ఆదాయం సగం కొట్టేస్తున్నారు. మీ కష్టాలు తీర్చేందుకు నేనున్నాను. జాలర్లు మాటకు కట్టుబడి ఉంటారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయి. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయం. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం' అని చంద్రబాబు వివరించారు.

## అభివృద్ధి అంటే.. బటన్ నొక్కడం కాదు

గత పాలకుల్లా బటన్ నొక్కి ప్రచారం చేసుకోవడం నాకూ వచ్చు. కానీ చేయాల్సింది అది కాదు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే నా ధ్యేయం. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టింది. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్‌బాక్సులు అదనంగా ఇచ్చాం. మత్స్యకారుల పిల్లలకు ప్రత్యేకంగా 6 రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేశాము. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నాము. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నాము. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నా'మని చంద్రబాబు వివరించారు.

## చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్

రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. అయినా నేను బుడగట్లపాలెంకు ఎందుకొచ్చానంటే ఇక్కడినుంచే జాలర్ల దశ దిశా మార్చాలని. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29శాతం మన రాష్ట్రంనుంచే ఉంటోంది. ఏపీనుంచే 32శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయి. మత్స్య ఉత్పత్తులద్వారా 16.50లక్షల మందికి ఉపాధిలభిస్తోంది. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలుతినాలి. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పని చేయాలంటే చేపలు తినాలి' అని చంద్రబాబు అన్నారు.

## దేశమంతా శ్రీకాకుళం వాసులే..

హైదరాబాద్, ఢిల్లీ సహా దేశంలోని పలు ప్రాంతాల్లో శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో శ్రీకాకుళం వాసులున్నారు. జిల్లాలో తెలివితేటలున్న నాయకులకు కొరత లేదు. నాగావళి, వంశధార ద్వారా నీరు సమృద్ధిగా వస్తుంది. జిల్లా వెంబడి ఎక్కువ జాతీయ రహదారులు ఉన్నాయి. బంగారం పండే భూములు, గనులున్నాయి. ఇక్కడి ఎమ్మెల్యే ఈశ్వరరావు మంచి వాక్ చాతుర్యం కలిగిన వ్యక్తి. ఈజిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త అప్పలనాయుడు ఎంపీ అయ్యాడు. ముచ్చటగా మూడోసారి గెలిచిన రామ్మోహన్‌నాయుడు కేంద్రమంత్రి అయ్యాడు. విశాఖవాసులు తలసరి ఆదాయంలో ముందుంటే రాష్ట్రం మొత్తంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే జిల్లా శ్రీకాకుళం. నేను భోగాపురం ఎయిర్ పోర్టు తీసుకొస్తే గత పాలకులు దాన్ని అటకెక్కించారు.మళ్లీ నేనే దాన్నిపూర్తిచేస్తాను. ఆనాడు నా మిత్రుడు ఎర్రన్నాయుడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఉద్దానంకు నీళ్లు తెచ్చారు. ఆయన కుమారుడు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో భోగాపురం పూర్తి కాబోతోంది. రామ్మోహన్‌నాయుడు పనితీరును ఢిల్లీ నాయకులు గొప్పగాచెబుతున్నారు.అయితే శ్రీకాకుళం అభివృద్ధి కాకపోతే నీ డిగ్రీ తిరిగి ఇవ్వాల్సిందేనని రామ్మోహన్‌కు నేను తేల్చి చెప్పాను' అని చంద్రబాబు చమత్కరించారు.

## గత పాలకులు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు

'ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి పది నెలలైంది. ఎన్నో సమస్యలున్నాయి. 4వసారి ముఖ్యమంత్రిగా చేస్తున్న నాకే సమస్యలు అర్థం కావడంలేదు. గత ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఆ సొమ్ము ఏంచేశారో లెక్కలు లేవు. నా ఇబ్బందులు మీకు చెప్పి మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. ఎన్ని సమస్యలున్నా ప్రజలను ఆదుకుంటాను. ఇలాంటి సభలు గడిచిన ఐదేళ్లలో ఎలా జరిగాయో మీకు తెలుసు. గత పాలకులు వస్తున్నారంటే మీ కొబ్బరిచెట్లు గోవిందా... ఒక నాయకుడు వస్తే చెట్లు నరికేయడం, పరదాలు కట్టేయడం చూశాం. కొందరిని ఇంట్లోనుంచి బయటకు రానివ్వకుండా నెత్తిన చెయ్యి పెట్టేవారు. ఐదేళ్లూ అభివృద్ధి ఆగిపోయింది. పెట్టుబడులు లేవు. పరిశ్రమలు పారిపోయాయి. దీనివల్ల చాలా నష్టం జరిగింది. 2019 తర్వాత కూడా టీడీపీ అధికారంలో ఉండుంటే రూ.7 లక్షల కోట్ల సంపద పెరిగేది. దీనివల్ల ప్రతి ఇంటికి రూ.50నుంచి 70వేలు తలసరి ఆదాయం పెరిగేది' అని చంద్రబాబు వివరించారు.

## ఎచ్చెర్లను అభివృద్ధి చేస్తా..

'ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రజల తలసరి ఆదాయం తక్కువ ఉంది. ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతాం. నియోజకవర్గంలో స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. 9 ఫిషింగ్ హార్బర్లు సిద్ధం చేస్తున్నాం. బోట్లు కొనిచ్చి గ్రామాన్ని ఒక సెంటర్‌గా తీసుకుని ఆర్థికంగా ఆదుకుంటాం. ఈ గ్రామంలో 499 ఇళ్లున్నాయి. 18మందికి ఇంటి జాగా లేదు. 6 నెలల్లోగా ఇళ్లు ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నాను. స్థానిక ఎమ్మెల్యే ఈశ్వరరావు బాగా పనిచేస్తున్నారు. మిత్రపక్షాలను కలుపుకుపోతున్నారు. రిజర్వాయర్లు సహా కాలువలు పూర్తిచేసి ఎచ్చెర్లను సస్యశ్యామలం చేసే బాధ్యత తీసుకుంటా'మని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## అందరికీ సంక్షేమం అందిస్తాం

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇప్పటికే 200కు పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, పేదలకు రూ.4,000పింఛన్లు ఇస్తున్నామని, దీపం-2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని వివరించారు. టీచరు పోస్టులు భర్తీ చేస్తున్నామని, రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తామని అన్నారు. జూన్‌నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు అందిస్తామని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270సేవలు అందిస్తున్నామని వివరించారు.వాటిని 1,000కి పెంచుతామన్నారు. భావనపాడులో పోర్టు కట్టాలనుకున్నా.. గత పాలకులు దాన్ని మూలపేటకు తెచ్చారని అన్నారు. ఐదేళ్లు ఆలస్యమైందని, రాబోయే సంవత్సరంలో మూలపేట పోర్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ వస్తోందని, దీనివల్ల 40 వేలమందికి ఉపాధి లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు.

# సాయం.. మన కర్తవ్యం!

- ప్రభుత్వ పాలసీలతో పైకొచ్చినవారు పేదలకు చేయూతనివ్వాలి
- రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి
- బుడగట్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు



ఎచ్చెర్ల (చైతన్య రథం): ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చినవారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి, అభివృద్ధిలోకి తెచ్చేందుకు చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో..' పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీ–పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవు' అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం చంద్రబాబు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన అలుపు లచ్చమ్మ మాట్లాడుతూ 'నా భర్త ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. నేను ఇంటి వద్దే ఉంటూ పిల్లల్ని చూసుకుంటాను. మాది పేద కుటుంబం' అని చెప్పుకుంది. సూరాడ అప్పన్న మాట్లాడుతూ.. 'మాకు అమ్మానాన్నలు లేరు. మా అక్కకు 15 ఏళ్ల క్రితమే పెళ్లైంది. కానీ రెండేళ్లకే మానసిక సమస్య తలెత్తడంతో.. ఆమెను భర్త వదిలేశాడు. ప్రస్తుతం ఆమె, పిల్లలు మావద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్ చేసింది. నేను, నా తమ్ముడు వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8మందిమి ఇరుకింట్లోనే ఉంటున్నాం. మా అక్కకు పింఛను ఇప్పించండి' అని వేడుకున్నాడు. సమస్యను విని చలించిపోయిన సీఎం చంద్రబాబు 'మీ సోదరికి వెంటనే పింఛను మంజూరు చేస్తున్నా. ఇల్లు నిర్మిస్తా'మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్గదర్శి గురిపూడి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ.. 'నేను టీచర్‌గా పని చేసి రిటైరయ్యాను. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, డిప్లమో, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కాలేజీ పెట్టాం. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆలోచన. నేను 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న ఇంట్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి ఆయన భార్యకు నైపుణ్యంపెంచి మా వ్యవసాయ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా, ప్రోగ్రామర్‌గా అవకాశం కల్పిస్తాం. వారి పిల్లలను మా కాలేజీలో ఉచితంగా చదివిస్తాం' అని ప్రకటించారు. మరో మార్గదర్శి పీవీఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ 'నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. 1995–2004 మధ్య సీఎం చంద్రబాబు ఐటీ స్కిల్ డెవలెప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. మేము అబ్రాడ్‌లో కంపెనీ పెట్టాం. 2018లో పైడి భీమవరంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీ పెట్టాం. కోవిడ్ సమయంలో మా పరిశ్రమ ద్వారా ఆక్సిజన్ అందించాం. చంద్రబాబుకు మేం రుణపడి ఉన్నాం. మా పరిశ్రమ తరపున లచ్చమ్మ కుటుంబానికి సాయం అందించడంతోపాటు 20 కుటుంబాలను దత్తత తీసుకుంటాం. మత్స్యకారులకు టూల్ కిట్స్, బోట్స్, వారి పిల్లలకు చదవును అందించడంతో పాటు స్కాలర్ షిప్స్ అందిస్తా'మని ప్రకటించారు.














- మత్స్యకారుల జీవితాలు వృద్ధిలోకి తెస్తా
- సమస్యలు నేరుగా వినాలనే మీవద్దకొచ్చా
- త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి
- ఐస్ ఫ్యాక్టరీ సహా ఇతర సదుపాయాల కల్పన
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ
- బుడగట్లపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి

# మీకు నేనున్నా..





ఎచ్చెర్ల (చైతన్య రథం): ప్రభుత్వపరంగా మత్స్యకారుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. మత్స్యకారుల జీవితాలు వృద్ధిలోకి తెచ్చేందుకు అన్నివిధాలా కృషి చేస్తానన్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించేందుకు ఎచ్చెర్చ నియోజకవర్గంలోని బుడగట్లపాలెం వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అక్కడ మత్స్యకారులతో సముద్రం ఒడ్డునే ముఖాముఖి నిర్వహించారు. తొలుత పోలేష్, రామలక్ష్మి దంపతులతో ముచ్చటిస్తూ.. మత్స్యకార కుటుంబాల సమస్యలపై ఆరా తీశారు. పోలేష్ మాట్లాడుతూ.... గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే వేట సులువవ్వడంతోపాటు ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యాకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... సమస్యలు నేరుగా వినేందుకే బుడగట్లపాలెం వచ్చానని, ఏంచేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు.

'మత్స్యకారుల సేవలో..' పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థికసాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామన్నారు. పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకూ ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేసి.. సమస్యలు పరిష్కరిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఐస్ ఫ్యాక్టరీ సహా వసతులు కల్పిస్తాం

అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు... కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. అర్ధరాత్రి పూట వేటకు వెళ్తామని, తిరిగి సురక్షితంగా వస్తామో రామో కూడా తెలియని పరిస్థితి అని మత్స్యకారులు వివరించారు. పట్టుకున్న చేపలు తీసుకొచ్చుకునేందుకు అవసరమైన సామాగ్రి, బాక్సులు కూడా లేవని, చిన్న పడవ కావడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తే తమతోపాటు చుట్టు పక్కల గ్రామాల వారూ ఉపాధి పొందుతారని మత్స్యకారులు వివరించారు. బోట్లు అద్దెకు తీసుకున్న వారికే చేపలు విక్రయించడం వల్ల పడ్డ కష్టానికి ఫలితం దక్కడం లేదని అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే మార్కెట్ ఏర్పాటవుతుందన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఫిషింగ్ హార్బర్ పూర్తిచేసి, ఐస్ ఫ్యాక్టరీ సహా ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతందని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని చంద్రబాబు వివరించారు. సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ముఖ్యమంత్రే తమ గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని మత్స్యకారులు ఆనందంగా వివరిచారు.

## ఆప్యాయంగా పలకరింపు

అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా? అంటూ ఆప్యాయంగా పలకరించారు. చేపలు ఎండబెట్టే విధానం, రోజువారీ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం... చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు.











చైతన్యరథం

# స్వర్ణాంధ్ర సాధనలో విశాఖ గేమ్ ఛేంజర్

- పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలకు శాశ్వత విముక్తి
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనే నా అభిమతం, ఆకాంక్ష
- వికసిత్ భారత్ విధానాలను పాటిస్తే 2047 నాటికి మనమే టాప్
- ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- ఎయిమ్స్‌కు దీటుగా సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతామని హామీ
- విజ్ఞానానికి సాంకేతిక తోడైతే వైద్యరంగంలో మరిన్ని విప్లవాలు సృష్టించవచ్చని ఉద్ఘాటన



విశాఖపట్టణం(చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన విశాఖ పట్టణమే స్వర్ణాంధ్రసాధనలో గేమ్‌ఛేంజర్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేసేందుకు చిరునామాగా నిలిచిన విశాఖలో అభివృద్ధి కారకాలు అనేకం ఉన్నాయన్నారు. రెండు మూడేళ్లలో విశాఖపట్టణంలో పెను మార్పులు చూడనున్నారని, భోగాపురం ఎయిర్‌పోర్టు దాదాపు పూర్తయ్యిందని,అతి త్వరలోనే మెట్రో వస్తుందని,నిర్ణీత కాలంలోనే పూర్తవుతుందని పేర్కొన్నారు. విశాఖ పట్టణంలోని ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం, సాంకేతిక విప్లవం కోసం సుదీర్ఘ ప్రసంగం చేశారు.

కార్యక్రమంలో భాగంగాముందుగా రూ.50కోట్లతో నిర్మించిన సెంటినరీ భవనాన్ని, పైలాన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంబేద్కర్ ఆడిటోరియంను, డిజిటల్ లైబ్రరీ,విజ్ఞాన పరిశోధనాకేంద్రాలను రిమోట్ సాయంతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన భవన సముదాయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన సదస్సులో పలు అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడారు. "అందరూ జన్మభూమి రుణం తీర్చుకోవాలనే సదుద్దేశంతో ఉండటం వల్ల ఆంధ్రా మెడికల్ కళాశాలలో అద్భుతమైన సెంటినరీ కట్టడం అందుబాటులోకి వచ్చింది. జన్మభూమి ఆదర్శంగా భవన నిర్మాణం జరగటం సంతోషదాయకం. దీనికి కృషి చేసిన ఆంధ్రా మెడికల్ కాలేజ్ వారికి అభినందనలు. ముందుకు వచ్చిన వెయ్యిమంది దాతలకు కృతజ్ఞతలు. భారతదేశంలోనే అత్యంత పురాతన కళాశాల్లో ఆంధ్రా మెడికల్ కాలేజీ ఒకటి కావటం విశేషం. ఉమ్మడి ఆంధ్రప్రదేశలో మొట్టమొదటిది. రేపటి తరానికి స్ఫూర్తిగా 1.4ఎకరాల భూమిలో రూ.50కోట్ల విరాళాలతో అద్భుతమైన కట్టడం నిర్మించారు. ఇది రాష్ట్రంలోని ఎన్నో సంఘటిత పనులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. దీని ఆధారంగా గుంటూరు, కాకినాడ, కర్నూలు, విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీల్లో కొత్త అలుమ్నీ కట్టడాలు ప్రారంభమవుతున్నాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## ఎయిమ్స్‌కు దీటుగా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతాం

"భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిమ్స్‌కు దీటుగా కేజీహెచ్‌ను అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు జారీచేశాను. త్వరలోనే ఆపని మొదలవుతుంది. గతంలో ఏంఎసీకి మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామని ఇవ్వలేదు. 1923లో ఆవిర్భవించిన ఆంధ్రా మెడికల్ కాలేజీ ఎందరో మహామహులను అందించింది. ఎప్పుడైనా ఎక్కడైనా పేసెంట్ సౌక ర్యాల గురించి ఆలోచించి పనులు మొదలు పెడతాం. ఇక్కడ మాత్రం మెడికల్ విద్యార్థుల కోసం ఆలోచించి సెంటినరీ బిల్డింగ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని సాయంతో వారు అన్ని సౌకర్యాలు పొందవచ్చు. డిజిటల్ లైబ్రరీని, రీసెర్చ్ సెంటర్‌ను ఉపయోగించి భవిష్యత్తులో ఉత్తమస్థానాలకు ఎదగొచ్చు. వైద్య విద్యార్థులు బాగుంటే సమాజం బాగుంటుంది. ఏఎంసీ మిగతావాటికి స్ఫూర్తిగా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.

## విశాఖకు ఉజ్వల భవిష్యత్తు..

"రాష్ట్రంలోనే కీలకమైన విశాఖపట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో కొత్తకొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి. రానున్న రెండు మూడేళ్లలో ఇక్కడ పెనుమార్పులు చోటుచేసుకుంటాయి. ఆర్థిక రాజధానిగా ఎదుగుతుంది. నాలెడ్జ్ హబ్‌గా మారుతుంది. గూగుల్, టాటా సహకారంతో, ఏఐ తోడుతో సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మారుతుంది. ప్రశాంతతకు మారుపేరైన ఈ నగరంలో ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు" అని చంద్రబాబు అన్నారు.

## పీ-4 ద్వారా ఆర్థిక అసమానతలకు శాశ్వత విముక్తి

"పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలు శాశ్వతంగా తొలగిపోతాయని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ధనవంతులు పేదవారిని ధనవంతులుగా మార్చే ప్రాజెక్టు ఇది. దీని ద్వారా బంగారు భవిష్యత్తు ప్రతి ఒక్కరికీ వస్తుంది. ప్రపంచంలోనే తెలుగు వారు నెం.1గా ఉంటారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అందరూ శ్రమిస్తే ఇది సాధ్యమవుతుంది. ప్రపంచంలోనే భారతదేశం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, అది భవిష్యత్తులో 3వ స్థానానికి చేరుతుందని విశ్వసిస్తున్నాను. 2028నుంచి అత్యధిక గ్రోత్ రేట్ ఉన్న దేశంగా భారత్ నిలుస్తుంది. నేను 1998లో ఐటీ కోసం మాట్లాడాను. దానికి ఊతం పలుకుతూ చదువు, ఉద్యోగరంగాల్లో మహిళలకు 33 శాతం అవకాశం కల్పించాను. దాంతో ఈరోజు మహిళలు పురుషులుకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఒకప్పుడు ఇండియానుంచి బ్రెయిన్ డ్రెయిన్ అవుతుందని అందరూ అనేవారు. నేడు ఆ పరిస్థితి బ్రెయిన్ గెయిన్ స్థితికి మారింది. ఏ చదువు చదివేవారికైనా ఐటీ డిగ్రీ ఉంటే వారి భవిష్యత్తులో ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. వైద్యరంగంలో విజ్ఞానానికి, సాంకేతిక తోడైతే విప్లవాలు జరుగుతాయి. దీనికి అనుగుణంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డేటా లేక్ తీసుకొచ్చాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ ద్వారా అనుసంధానం చేశాం. భవిష్యత్తులో ఏ పథకం అమలుకైనా, ఏ కార్యక్రమం చేపట్టడానికైనా అది దోహదపడుతుంది. కుప్పంలో ఏఐ సాయంతో సరికొత్త ప్రాజెక్టు చేపడుతున్నాం. అది విజయవంతం అయితే ప్రపంచానికి మన సాంకేతిక విజ్ఞానం మార్గదర్శిగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరి అలవాట్లు మారాలి. ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా తయారవ్వాలి. వైద్య ఖర్చులు తగ్గే పరిస్థితి రావాలి. రియల్ టైం డేటా సాయంతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. టాప్ 10 రోగాలకు వాటితో పరిష్కారం చూపాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## వైద్యరంగాన్ని పటిష్టం చేస్తున్నాం...

"రాష్ట్రంలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నాం. దీనిలో భాగంగానే అనకాపల్లిలో నైపర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖలో రూ.60 కోట్లతో లెవెల్-2 క్యాన్సర్ సెంటరను అందుబాటులోకి తీసుకొస్తాం. కేజీహెచ్‌ను సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎయిమ్స్‌కు దీటుగా తీర్చిదిద్దుతాం. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. అలాగే ఇప్పుడు కూడా సాంకేతిక సాయంతో విప్లవాలు జరుగుతాయి. సుమారు వెయ్యిరకాల సేవలను ప్రజలకు సులువుగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకొచ్చాం. పీ-4 విధానం, స్వర్ణాంధ్ర-2047 వేదికలగా సంపద సృష్టిస్తాం. ప్రజలకు బంగారు భవిష్యత్తును అందిస్తాం. అంబేద్కర్, అబ్దుల్ కలాం, ఎన్టీఆర్‌లాంటి మహనీయులు పాటించిన విధానాలు ఎందరికో స్ఫూర్తి నింపాయి. వారిని ఆదర్శంగా తీసుకొని స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు కృషి చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ శ్రీభరత్, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఇతర ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ఎన్టీఆర్ యూనివర్శిటీ వీసీ పి చంద్రశేఖర్, మెడికల్ ఎద్యుకేషన్ డైరక్టర్ డీఎస్వీఎల్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, ఏఎంసీ ఛైర్మన్ టి రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ కేవీఎస్ఎం సంధ్యాదేవి, రవి వెంకటాచలం, బి దేవీమాధవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ కె. శివానంద, పెదవీర్రాజు, ఎస్‌కెఈ అప్పారావు, శశిప్రభ, టి. రాధ తదితరులు పాల్గొన్నారు.











# మత్స్యకారులకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే

- **ఇచ్చిన మాట ప్రకారం వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు**
- **మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**



ఎచ్చెర్ల (చైతన్యరథం): మత్స్యకార కుటుంబాలు మొదటినుండీ టీడీపీతోనే ఉంటున్నాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బోడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతో కలిసి శనివారం మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఎన్ని కష్టాలున్నా.. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని పెంచి అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకార కుటుంబాలు మొదటి నుండి టీడీపీతోనే ఉన్నాయి. మత్స్యకారుల గురించి నిత్యం ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం, నాయకుడు మన చంద్రబాబు నాయుడు మాత్రమే.మత్స్యకారులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వేట నిషేధ సమయంలో అందించే భృతి రూ.4000తో ప్రారంభించి నేడు ఏకంగా రూ.20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. సుమారు 1.30 లక్షల మందికి వేట నిషేధ భృతి అందించిన ఘనత మనదే. ఒకప్పుడు 50 సంవత్సరాలకే పెన్షన్ అందించాం. వలలు, పడవలు సహా అనేక రకాలైన పనిముట్లను మత్స్య కారులకు సబ్సిడీతో అందించాం. జీవో 217 రద్దు చేసి మత్స్యకారుల జీవనాన్ని కాపాడిన ఘనత మన ప్రభుత్వానిదే. జగన్ రెడ్డి ఐదేళ్లు మత్స్యకారులను మోసంచేశాడు. పథకాలన్నీ నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వ నిధుల్ని కూడా దూరంచేసి దగా చేశాడు. ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల నిధుల్ని దోపిడీ చేశాడు. మత్స్యకారులకు గృహ నిర్మాణం కోసం అదనపు సాయం అందించిన ఘనత మనదే. మత్స్య కారులకు మెరుగైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర పథకాలు అన్నీ పునరుద్ధరిస్తున్నాం. మత్స్య కారులకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి మా మత్స్యకార కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## గంగపుత్రులకు సీఎం చంద్రబాబు చేయూత

- **వేట నిషేధభృతి రూ.20 వేలకు పెంపు**
- **జీవో 217 తెచ్చి మత్స్యకారుల జీవనోపాధి మీద దెబ్బ కొట్టిన జగన్**
- **దానిని రద్దుచేసి అండగా నిలిచిన చంద్రబాబు**
- **మత్స్యకారుల సంక్షేమం కూటమి పాలనతోనే సాధ్యం**
- **మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగించే గంగపుత్రులకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందే ఉంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధకాల భృతిని ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచారన్నారు. 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ మత్స్యకారులకు చేసిందేమీ లేకపోగా కనీసం వేట నిషేధకాల భృతిని కూడా సక్రమంగా ఇవ్వలేదని విమర్శించారు. పైపెచ్చు జీవో 217 తెచ్చి రాష్ట్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నడిచే చెరువులు, జలాశయాలు వైసీపీ నేతలకు అప్పజెప్పి మత్స్యకారుల జీవనోపాధి మీద జగన్ దెబ్బ కొట్టారన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఆ జీవో రద్దు చేసి మత్స్యకారులకు అండగా నిలిచారు. గత టీడీపీ హయాంలో మత్స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. మత్స్యకారులకు సబ్సిడీతో పడవలు, వలలు, ఐస్ బాక్స్ లు, డీజిల్ అందించాం. రూ.5 లక్షల చంద్రన్న బీమా అమలు చేశాం. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రూ. 10 వేల ఆర్థిక సాయం చేశాం. మత్స్యకారుల పిల్లల కోసం రాష్ట్రంలో 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించాం. మత్స్యకారుల సంక్షేమం కూటమి పాలనతోనే సాధ్యమని ఒక ప్రకటనలో మంత్రి డోలా స్పష్టం చేశారు.

## మేడే వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

### పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్




మంగళగిరి(చైతన్యరథం): టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. మొగల్రాజపురం సిద్ధార్థ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్మిక దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసం శెట్టి సుభాష్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు సుబ్బారావు, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సం క్షేమానికి, కార్మికుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలనలో కార్మికులు కడుపునిండా తిండికూడా తినలేని దుస్థితి ఉండేదని.. నేడు వారి భద్రత, జీవనాన్ని మెరుగుపరిచేందుకు, సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## అణగారిన వర్గాల ఆశా కిరణం అంబేద్కర్



- **భావితరాలకు ఆదర్శప్రాయుడు**
- **ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు**
- **మడకశిరలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ**

మడకశిర(చైతన్యరథం): అణగారిన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,ఆ మహనీయుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకు వెళ్ళాలని, ఆయన మార్గం అందరికీ అనుసరణీయమన న్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ఇంత బలంగా నిలబడటానికి ప్రధాన కారణం ఆయన రాసిన రాజ్యాంగమే అని, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచి పోయిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అన్నారు. నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. దేశ భవిష్యత్ అవ సరాలను ముందే ఊహించి, వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మంత్రి కొని యాడారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అంతకుముందు ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజుతో కలిసి మంత్రి కలిసి డప్పు వాయించారు.



# బిగ్‌బాస్ కుటుంబం కటకటాల్లోకే...

- లిక్కర్ స్కామ్ లోకల్ కాదు.. ఇంటర్నేషనల్
- అధికారిక సేల్ తగ్గించి వేల కోట్లు దోచారు
- రూ.10 వేల కోట్లకు పైనే కుంభకోణం
- నాసిరకం మద్యంతో ప్రాణాలు తీశారు
- ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): లిక్కర్ స్కామ్ లోకల్ కాదు..ఇంటర్నేషనల్ అని, కమీ షన్ల రూపంలో వేల కోట్లు దోచేయడంతో పాటు అమాయకుల ప్రాణాలు బలితీసుకున్న వారిపై ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలని పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యా లయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ స్కామ్ టోటల్ లోటస్ పాండ్‌లోనే జరిగింది..లిక్కర్ స్కామ్ రూ.3200 కోట్లకు పరిమితం కాలేదు.. రూ.10 వేల కోట్లకు పైనే జరిగిందని ఆరోపించారు. అధికారిక సేల్ తగ్గించి అక్రమం గా అమ్మేసి వేల కోట్లు దోచేశారని పేర్కొన్నారు. ఆ మద్యంలో ప్రమాదకర రసాయనాలు ఉన్నాయని ప్రఖ్యాత ఎస్‌జీఎస్ ల్యాబ్ ఎప్పుడో చెప్పినా కమీషన్ల రూపంలో వేల కోట్లు దోచేయడంతో పాటు అమాయకుల ప్రాణాలను బలితీసుకున్నారని ధ్వజమెత్తారు. కారకు లైన వారిపై ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. దురాశతో ప్రజల ప్రాణాల ను పణంగా పెట్టి అంతిమ లబ్ధిపొందిన బిగ్‌బాస్ కుటుంబం కటకటాలు లెక్కపెట్టాల్సిం దేనని స్పష్టం చేశారు. రూ.100 కోట్ల స్కామ్‌కే ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎం, నాలుగు రాష్ట్రాల ప్రముఖులు జైలుకెళ్లారు..రూ.10 వేల కోట్ల కుంభకోణంలో ఎంతమంది వెళ్లాలో అర్థం చేసుకోవాలన్నారు. రూ.60 కోట్ల బోఫోర్స్ కుంభకోణంతో రాజీవ్ గాంధీ రాజకీయ పతనం ప్రారంభమైతే 2జీ స్కామ్‌తో మొత్తంగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితి తెచ్చుకుందని వ్యాఖ్యానించారు.

## రూ.1.30 లక్షల కోట్ల లావాదేవీలు

వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగింది రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా? అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను అనుమతించలేదు. ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే..జగన్‌రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. ప్రస్తుతం విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సి న అవసరం ఉంది. రూ.3200 కోట్ల కుంభకోణం అంటున్నారు...అనధికారిక అమ్మకా లను పరిగణనలోకి తీసుకోవడం లేదు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కుంపముంచింది. 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టింది.ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయని గుర్తుచేశారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు. మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు..ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయి. కానీ లక్షల కోట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయి నట్లు లెక్క చూపారు. జగన్‌రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టు మెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారు.

## రూ.10 వేల కోట్లకు పైనే కుంభకోణం

రూ.3200 కోట్ల కుంభకోణం అంటున్నారు... అనధికారిక అమ్మకాలను పరిగణన లోకి తీసుకోవడం లేదు. రూ.10 వేల కోట్ల పైనే కుంభకోణం జరిగింది. ఎస్పీవై ఇండస్ట్రీ మిథున్‌రెడ్డి చేతుల్లోకి వెళ్లిపోయిందని సజ్జల శ్రీధర్‌రెడ్డి నాకు అప్పుడే చెప్పారు. మాగుం ట శ్రీనివాసులురెడ్డి కుటుంబానికి చెందిన మెక్‌డోల్ డిస్టలరీ మూసుకు నే పరిస్థితి వచ్చింది. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టలరీలను అడ్డంగా మూసేశారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులు బాటును కూడా తొక్కేశారు. తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారు.. జగన్‌రెడ్డి అండ్ బ్యాచ్‌కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగింది. ఐఎస్ఐ గుర్తిం పు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్‌జీఎస్ లేబోరేటరీ సంచలన విషయాలు వెల్లడించిం ది. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోఫులరిక్ యాసిడ్, డై ఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చింది. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పో తారని స్పష్టం గా నివేదిక ఇచ్చారు. అప్పట్లో నేను మూడు సార్లు మీడియా ముందుకు వచ్చి మద్యం విక్రయాల్లో భారీ స్కామ్ జరుగుతోందని చెప్పాను. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం మా మాటలు పట్టించుకోలేదు. తమకు డబ్బుంటే చాలనే లెక్కలో ముందుకెళ్లారు. అసలు మనుషుల ప్రాణాలు తీసే హక్కు వీళ్లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోతే ప్రపంచమంతా చలించిపోతోంది. ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు.. లక్షల మంది మంచాన పడ్డారు. నెల్లూరు పొగతోట హాస్పిటళ్లకు కేంద్రం. ఆ ప్రాంతంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ అనేక మంది ప్రాణాలు విడిచారు. చీప్ లిక్కర్ తాగి లివర్ దెబ్బతిని అనేక మంది చనిపోతున్నారని వైద్యులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాల ను తీసేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

## వేలాది మంది ప్రాణాలు బలితీసుకున్నారు

ఢిల్లీలో రూ.100 కోట్ల ఆరోపణలకు సీఎం, డిప్యూటీ సీఎం, తెలంగాణ, ఏపీ, తమిళనాడుకు చెందిన ప్రముఖులను ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలో రూ.10 వేల కోట్లకు పైగా అక్రమాలు జరిగాయి. ఇక్కడ రెండు రకాలుగా విచారణ జరగాల్సి ఉంది..అది సిట్ లెవల్‌లోనే తేలిపోతుందా..లేక ఈడీ, సీబీఐ ఎంటరవుతాయో చూడాలి. కమీషన్లతో వేల కోట్లు దోచుకోవడంతో పాటు అనధికారిక సేల్స్ ఒకటైతే, నాసిరకమైన మందు ఇచ్చి ప్రజలు ప్రాణాలను తీసుకోవడం రెండో నేరం. ఆవేశంలో కత్తి, రాయో తగిలి ప్రాణాలు ఒక మనిషి కోల్పోతే నిందితుడిపై హత్య కేసు బనాయించి జీవితఖైదు విధి స్తారు. ఇక్కడ నాసిరకం మద్యం పోసి వేలాది మంది ప్రాణాలు బలితీసుకున్న వారికి ఎలాంటి శిక్ష వేస్తారు. ఈ లిక్కర్ స్కామ్‌తో తాడేపల్లి ప్యాలెస్‌కు సంబంధం లేదు..టోటల్ లోటస్ పాండ్. కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించింది. బ్రాండ్‌ను బట్టి క్రేట్(48 బాటిల్స్)కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారు. అనఫిషియల్ సేల్‌తో ఒక్కో క్రేట్‌కు రూ.10 వేల వరకు ఆర్జించారు. ఈ కేసులో ఇప్పుడు ఎవరు జైలుకు వెళ్లాలి.. వేల కోట్లు ఏ కుటుంబం చేతుల్లోకి వెళ్లా యి.. ఏ కుటుంబం ఎన్ని కుటుంబాల్లోని అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది.. ఏ కుటుంబం దురాశ కారణంగా అమాయకులు మంచాలపాలయ్యారో తేలాల్సిన అవసరం ఉంది.

## బిగ్‌బాస్ కుటుంబం కటకటాలు లెక్కపెట్టాలి

బాధితుల ఆర్తనాదాలు నేను స్వయంగా విన్నాను..వారి బాధలు ప్రత్యక్షంగా చూశాను. మనుబోలు మండలం మద్దమూడిలో భర్తలు చనిపోయి 17 మంది వితంత వులుగా మారారు. వారి గోడు వింటే గుండె తరుక్కుపోతుంది. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది..కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలి. దురాశతో అంతిమ ప్రయోజనం పొందిన బిగ్‌బాస్ కుటుంబం కటకటాలు లెక్కపెట్టాలి. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుంది..వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలి. ఇంత బహిరంగంగా జరిగిన దోపిడీ చరిత్రలో ఎక్కడా వినలేదు..చూడలేదు.

క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్‌రెడ్డి ఎవరైనా చెప్పగలరా. అప్పు డేమో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్లు దోచేశాడు.. మొన్నేమో పేదల ప్రాణాలను పణంగా పెట్టి దోపిడీ సాగించాడు. వైసీపీ పాలనలో జరిగినన్ని పాపాలు, నేరాలు, ఘోరాలు చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ధ్వజమెత్తారు. మరోవైపు కసిరెడ్డి తనకు తెలియకుండా అదనంగా రూ.2 వేల కోట్లు ఎత్తేశాడని యలహంక ప్యాలెస్‌లో కూర్చుని జగన్‌రెడ్డి బాధపడిపోతున్నాడట అని వ్యాఖ్యానించారు.

# కర్మయోగి అమలులో టాప్ 5లో ఆంధ్రప్రదేశ్

- ఉద్యోగులకు డిజిటల్ శిక్షణలో పురోగతి
- విజన్ 2047 నిర్మాణంలో మార్గదర్శకం

అమరావతి(చైతన్యరథం): ఐజీవోటీ కర్మయోగి అమలులో ఏపీఎస్‌డీపీఎస్ నేతృత్వం లో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య అభివృద్ధి కి డిజిటల్ శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఐజీవోటీ కర్మయోగి కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్ డీపీఎస్) సమన్వయంతో వేగంగా అమలుచేస్తోంది. ప్రజలతో మమేకమై ఆధునిక పాలనను లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగుతోంది. గత ఏడాది అక్టోబర్ 16న ఏపీ ప్రభుత్వం, కెపాసిటీ బిల్డింగ్ మిషన్, కర్మయోగి భారత్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. దీనిద్వారా ఏడు లక్షల మందికి పైగా ఉద్యోగులు డిజిట ల్ ప్లాట్‌ఫాంలో శిక్షణ పొందేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 6న కేబినెట్ ఆమోదించిన సామర్థ్య అభివృద్ధి, నాలెడ్జ్ సొసైటీ పాలసీ.. అనంతరం ఫిబ్రవరి 18న జారీ అయిన జీవో 2 ద్వారా కార్యరూపం దాల్చింది. 2025 ఏప్రిల్ 25 నాటికి రాష్ట్రస్థాయిలో నమోదైన వారు 8,55,799 మంది, కోర్సులకు నమోదైన వారు 6,36,719 మంది, కోర్సులు పూర్తిచేసిన వారు 3,69,844 మంది. ఈ గణాంకాలతో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. కర్మయోగి ద్వారా ఉద్యోగుల పనితీరుపై ఆధారపడి ఫంక్షనల్ కాంపిటెన్సీలకు అనుగుణంగా శిక్షణ అందుతోంది. ఇది ప్రభుత్వ సేవల నాణ్యత, ప్రజలతో పరస్పర చర్యను మెరుగుపరు స్తోంది. ఏపీఎస్ డీపీఎస్ పర్యవేక్షణలో గట్టి మానిటరింగ్, విభాగాల మధ్య సమన్వయం, జిల్లాస్థాయి చొర వతో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యాచరణ స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అనుగుణంగా ఉంది. ఏపీ ప్రభుత్వం సామర్థ్య వంతమైన, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకున్న పాలనా వ్యవస్థను నిర్మించడంలో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

### టాప్-5 రాష్ట్రాల గణాంకాలు (ఏప్రిల్ 25, 2025 నాటికి):

| ర్యాంక్ | రాష్ట్రం | నమోదైన ఉద్యోగులు | కోర్సుల్లో నమోదు | కోర్సు పూర్తి |
|---|---|---|---|---|
| 1 | రాజస్థాన్ | 7,01,708 | 28,75,784 | 16,81,766 |
| 2 | మహారాష్ట్ర | 4,92,520 | 14,86,829 | 9,49,788 |
| 3 | బీహార్ | 13,70,605 | 9,31,729 | 6,15,366 |
| 4 | ఒడిషా | 3,65,777 | 9,05,494 | 5,87,640 |
| 5 | ఆంధ్రప్రదేశ్ | 8,55,799 | 6,36,719 | 3,69,844 |

# మాజీ సీఐడీ సునీల్‌కుమార్‌పై ఫిర్యాదు

- చేపల చెరువు సాగు అడ్డుకుంటున్నారు
- బినామీని పెట్టుకుని దౌర్జన్యం చేయిస్తున్నారు
- 30 మంది రైతులను ఇబ్బంది పెడుతున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో రైతుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ గండి బాబ్జీ అర్జీలు స్వీకరించారు. మాజీ సీఐడీ అధికారి సునీల్‌కుమార్ వల్ల దాదాపు 30మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకటకృష్ణారావు, పలువురు రైతులు ఫిర్యాదుచేశారు. నాగేంద్ర అనే బినామీని పెట్టుకుని రైతులు చేపల చెరువు సాగుచేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని.. అధికారులు వారికి తొత్తులుగా పనిచేస్తూ తమను పట్టించుకోవడం లేదని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

– నాటి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అండతో తీగల చెరువు డొంకను వైసీపీ నాయకుడు నాసిన మల్లికార్జున దౌర్జన్యంగా ఆక్రమించుకున్నా అధికారులు పట్టించుకోలేదని నెల్లూరుజిల్లా విడవలూరుకు చెందిన దాసరి విజయ్‌కుమార్ ఫిర్యాదుచేశారు. ఈ ఆక్రమణపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

– గతంలో తమకు ప్రభుత్వం బీ ఫారం ఇచ్చిన భూమిని కబ్జాదారులు దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం ముసా పురం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఫిర్యాదు చేశాడు.

– దివ్యాంగుడినైన తాను టీడీపీకి అనుకూలంగా మాట్లాడటంతో గతప్రభుత్వంలో జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి తన పింఛన్ ఆపివేయించారని కడప జిల్లా వీరపునాయునిపల్లె ఉరుటూరు గ్రామానికి చెందిన కొత్తపు పెద్దగంగిరెడ్డి తెలిపారు. పింఛన్ ఇప్పించాలని వేడుకున్నారు.

– తమ భూమిని సర్వేచేసి తమకు అప్పగించాలని అధికారులకు చలానాకట్టి అర్జీపెట్టుకోగా అధికారులు వచ్చి సర్వే చేయకుండా ఫొటోలు తీసుకెళ్లి సమస్యను పరిష్కరిం చకుండానే క్లోజ్ చేశారని అల్లూరి సీతా రామరాజు జిల్లా జి.మాడుగులకు చెందిన మత్స్యరాస సన్యాసిరాజు ఫిర్యాదు చేశాడు.

– కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సుంకర వీరభద్రప్రసాద్ సమస్యను వివరిస్తూ అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షానికి చెరువుకు గండ్లు పడ్డాయని.. గండ్లను పూడ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

– తనకు పిత్రార్జితంగా వచ్చిన భూమిని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ రాధా కృష్ణారెడ్డి ఆక్రమించుకున్నాడని నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన జక్కంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ అక్రమణకు అధికారులు కూడా సహకరించారని.. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.







# పోప్ ఫ్రాన్సిస్‌కు వీడ్కోలు

- శోకతప్త హృదయాలతో ముగిసిన అంత్యక్రియలు
- భారత్ తరపున రాష్ట్రపతి ముర్ము శ్రద్ధాంజలి



పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు ముగిశాయి. పోప్‌కు ఇష్టమైన రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బసిలికాలో ఖననం చేసినట్టు వాటికన్ వర్గాలు వెల్లడించాయి. అనంతరం ఆయన సమాధి వద్ద కార్డినల్స్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారని వెల్లడించాయి. అయితే, చర్చిలో అంత్యక్రియలు ప్రయివేట్‌గా నిర్వహించారు. కేవలం ఉన్నతస్థాయి కార్డినల్స్,పోప్ సన్నిహితులు మాత్రమే హాజర య్యారు. అంతకుముందు వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్ నిర్వహించిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా 50కి పైగా దేశాధినేతలు, వివిధ దేశాలనుంచి వచ్చిన ప్రముఖులు క్యాథలిక్కుల అత్యున్నత గురువుకు నివాళులు అర్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు కార్యక్రమానికి హాజరై పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. వీరితోపాటు దాదాపు లక్షన్నరమంది సాధారణ పౌరులు పోప్ అంత్యక్రియలను వీక్షించేందుకు వచ్చినట్టు అంచనా. శాంటామారియా చర్చికి ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలోనూ రోమ్ వీధుల్లో లక్షలాది మంది బారులు తీరారు.

పోప్ ఫ్రాన్సిస్ ఏప్రిల్ 21న తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. అంతకు ఒకరోజు ముందే ఈస్టర్ నాడు ప్రజలకు సందేశం ఇచ్చిన పోప్.. జీవితసారాన్ని ప్రపంచానికి గుర్తుచేశారు. శాంతి పునరుద్ధరణ కోసం కృషిచేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో జన్మించిన పోప్ ఫ్రాన్సిస్.. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. లాటిన్ అమెరికా నుంచి పోప్‌గా ఎన్నికైన మొట్టమొదటి వ్యక్తిగా ఆయన ఖ్యాతి గడించారు.

## నివాళి అర్పించిన భారత రాష్ట్రపతి

అంతకుముందు, వాటికన్ సిటీలోని బసిలికా ఆఫ్ సెయింట్ పీటర్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోప్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88)కు అంత్యక్రియల నేపథ్యంలో.. రెండు రోజుల పర్యటనగా శుక్రవారమే భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రోముకు చేరుకున్నారు. చెక్కతో చేసిన శవపేటికలో ఉంచిన పోప్ పార్థివదేహాన్ని సందర్శించి ముర్ము నివాళి అర్పించారు. ముర్ము వెంట కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా ఉన్నారు. శనివారం వాటికన్ సిటీలో జరిగే పోప్ అంత్యక్రియల్లో పాల్గొని భారత ప్రభుత్వం, ప్రజల తరపున రాష్ట్రపతి నివాళి అర్పించారు.









బుడగట్లపాలెం గ్రామ దేవతలు సింగాలమ్మ, కొత్తమ్మలను దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.



# మాది చేతల ప్రభుత్వం

**- మత్స్యకారులకు ఇది పండుగ రోజు**
**- మత్స్యకార భృతి పంపిణీ సభలో మంత్రి నిమ్మల**

నర్సాపురం (చైతన్యరథం): సమర్ధుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేరుస్తూ మాట నిలబెట్టుకొంటోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అందులో భాగంగానే మత్స్యకారులకు వేట నిషేధకాల భృతిని పదివేల రూపాయల నుంచి రూ.20,000కు పెంచి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా 'మత్స్యకారుల సేవలో' పథకం కింద మంత్రి నిమ్మల మత్స్యకారులకు వేటనిషేధ భృతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నర్సాపురంలో శనివారం మధ్యాహ్నం లబ్ధిదారులందరికీ ఖాతాల్లో డబ్బు పడటం ఆనందదాయకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల సేవలో పథకానికి 1,29, 178 లబ్ధిదారులను ఎంపిక చేయగా వీరికి ఒక్కొక్కరికి 20,000 చొప్పున రూ.258.356 కోట్లు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసినట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రారంభించడం అరుదైన విషయంగా ఆయన అభివర్ణించారు. బీసీల పట్ల, మత్స్యకారుల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న అభిమానానికి ఇది ప్రత్యక్ష తార్కాణమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి పూర్వం సమాజంలోనే సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితమైన రాజకీయాల్లో ఎన్టీఆర్ హయాంలో బీసీలకు పెద్దపీట వేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీలను సమాదరించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు, బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. టీడీపీ పట్ల ప్రత్యేకించి మత్స్యకార సోదరుల మమకారం ఎప్పటికీ మరువలేమన్నారు. కూటమిలోని మూడు పార్టీల అధినేతలు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్రిమూర్తుల్లా జత కూడటం మన రాష్ట్రానికి గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. ఈ పథకం కింద నర్సాపురం ప్రాంత మత్స్యకారులకు ఒనగూరిన లబ్ధిని గణాంకాలతో సహా మంత్రి వివరించారు. మత్స్యకార సదస్సులో స్థానిక ఎమ్మెల్యే నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, లబ్ధిదారులైన మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలి

**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**

విశాఖపట్టణం (చైతన్యరథం): రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాల్సి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖకే కాకుండా ఉత్తరాంధ్ర ప్రాంతానికి వైద్యసేవల్లో కీలకమైన కేజీహెచ్ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆసుపత్రుల నిర్వహణ కొరకు ప్రత్యేక ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. శనివారం ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవ వేడుకలో ఆయన మాట్లాడారు. సీఎస్సార్ నిధుల సాయంతో ఆసుపత్రుల్లో, ప్రధానంగా కేజీహెచ్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. పీజీ సీట్లు పెంచాలని, రోగులతో పాటు, విద్యార్థులకు, వైద్యులకు సదుపాయాలను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ ఆదర్శంగా, ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటారని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

### కొత్త సంస్కరణలకు చిరునామా చంద్రబాబు: మంత్రి సత్యకుమార్

సరికొత్త సంస్కరణలకు, ఆవిష్కరణలకు చిరునామా ముఖ్యమంత్రి చంద్రబాబు అని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కితాబిచ్చారు. శనివారం విశాఖలోని ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. వైద్య రంగంలో విశాఖలోని కేజీహెచ్ జీవనాడి అని, ఇక్కడ వసతులను విస్తరించాలని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. గతంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోయినా ఏఎంసీ పూర్వ విద్యార్థులు విరాళాల రూపంలో అద్భుతమైన భవనాన్ని నిర్మించుకోవటం అభినందనీయమన్నారు. తల్లికి సేవ చేయటంలో భాగంగానే పూర్వ విద్యార్థులు సాయం చేశారని అభివర్ణించారు. స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. విశాఖ మంచి నగరమని ఇక్కడ అందరూ ఉండటానికి, పని చేయడానికి ఇష్టపడతారని మంత్రి పేర్కొన్నారు.

### వైద్య రంగానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం: ఎంపీ భరత్

వైద్య రంగానికి, అందులో చేపట్టే పనులకు, సేవలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ఏఎంసీ సెంటినరీ లాంటి భవనాలను కట్టడం గొప్ప నిర్ణయం, దీనిని బాగా నిర్వహించటం కూడా ప్రధానం అని ఎంపీ అన్నారు. ఏంఎసీ, విమ్స్ మంచి సంస్థలను, ఎందరికో ఉత్తమ భవిష్యత్తును ఇచ్చాయని పేర్కొన్నారు.



## మత్స్యకారులకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- **ఇచ్చిన మాట ప్రకారం వేటనిషేధ భృతి రూ.20 వేలకు పెంపు**
- **మచిలీపట్నం ఎంపీ బాలశౌరి**

అమరావతి (చైతన్యరథం): ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతిని రూ.10 వేల నుండి రూ.20 వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం హర్షణీయమని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. కృష్ణా జిల్లాలో మొత్తం 13077 మంది మత్స్యకార కుటుంబాలకు రూ.26.15 కోట్లు శనివారం అందజేశామని తెలిపారు. అంతేకాకుండా, మత్స్యకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.20 వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.258 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాలో స్వయంగా చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో కూడా మత్స్యకారులకు వలలు, పడవలు ఐస్ బాక్సులు రాయితీలపై ఇచ్చారని గుర్తుచేశారు.

సీఎస్ఆర్ నిధులతో నాగాయలంక మండలం గుల్లలమొదలో 6 కోట్ల రూపాయల వ్యయంతో జెట్టీ నిర్మాణం, ఫిష్ డ్రై ప్లాట్ ఫారంలు, ఆరోగ్య కేంద్రం, రెండు పెద్ద మర పడవలు, చేపల రవాణా నిమిత్తం ఒక వాహనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇప్పటికే ఓఎన్‌జీసీ వంటి సంస్థల సహకారంతో మత్స్యకారులకు ఐస్ బాక్సులు అందచేశామని తెలిపారు.

చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే 10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నారని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్ల వరకు (మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్‌కు 9 రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు ఎక్కువగా ఉండే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అవనిగడ్డ నియోజకవర్గంలో నాగాయలంక, కోడూరు మండలాలు, పెడన నియోజక వర్గంలో పెడన, బంటుమిల్లి, కృతివెన్ను మండలాల్లోని మత్స్యకారులు ప్రభుత్వ చర్యల వల్ల ఆర్థికంగా నిలదొక్కు కుంటారని ఎంపీ బాలశౌరి వివరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించాలి

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచన



సాలూరు (చైతన్యరథం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయమే లక్ష్యంగా ప్రతికార్యకర్త బాధ్యతతో పనిచేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. శనివారం మక్కువ మండలంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 21 పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... గ్రామ కమిటీల ద్వారా పార్టీ బలోపేతం సాధించాలి. ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో విస్తృత్తంగా ప్రచారం చేయాలని, రాబోయే రోజుల్లో 'అమ్మకు వందనం', 'రైతు భరోసా' పథకాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ త్రాగునీరు, రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేసి ప్రజల సమస్యలు నా దృష్టికి తీసుకురావాలి. తక్షణమే వాటిపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. తన ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు. పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14.68 కోట్లు మంజూరు చేశామని, మందస మండలంలో రూ.8కోట్లతో తారు రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. మే మొదటి వారంలో పట్టణానికి తాగునీరు సరఫరా చేసేం దుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వజ్రపు కొత్తూరు మండలం నువ్వలరేవు గ్రామానికి చెందిన మువ్వల నగేష్ మృతి చెందాడని, న్యాయం చేయాలని అతని తల్లి మువ్వల సుందరి కోరారు. మత్స్యకారుల జీవనభృతిలో అవకతవకలు జరిగాయని వాటిని సరిచేయాలని గుణుపల్లికి చెందిన మత్స్యకారులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, నాయకులు లొడగల కామేశ్వ రరావు, గురిటి సూర్య నారాయణ, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, కొండే నర్సింహులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి బాధిత కుటుంబాలను ఫోన్‌లో పరామర్శిస్తారా? : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



రణస్థలం (చైతన్యరథం): కాశ్మీర్లో ఉగ్ర దాడి విషయం తెలియగానే ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన కుదించుకుని ఢిల్లీ వచ్చారని.. మానవత్వం లేని జగన్మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాలను ఫోన్లో పరామర్శించడమేంటని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితులు సహకరించకున్నా మత్స్యకారులకు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపల వేట నిషేధ భృతి అందజేస్తున్నారని తెలిపారు.

## మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం విస్మరించిన గత ప్రభుత్వం

### •రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిన వ్యక్తి జగన్ : మంత్రి అచ్చెన్నాయుడు



ఎచ్చెర్ల (చైతన్యరథం): రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో మత్స్యకారుల, సంక్షేమ, అభివృద్ధిని విస్మరించారని కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలేంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మత్స్యకార చేయూత పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 27 వేల మంది అర్హత ఉన్న మత్స్యకారును తొలగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వారందరికీ మత్స్యకార చేయూత పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. రూ.450 కోట్ల రూపాయలు అత్యధిక నిధులు వెచ్చించి వారిస్వప్రయోజనాల కోసం బుడగట్లపాలేం హార్బర్ నిర్మాణం హంగామా చేసి శంకుస్థాపన చేశారని విమర్శించారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలేంలో రూ.250 కోట్ల అంచనాలతో వ్యయంతో హార్బర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గడిచిన ఐదేళ్లలో మత్స్యకారులకు సబ్సిడీపై ఒక్క పరికరాలు కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. జిల్లాలో వలసలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోని, హార్బర్, జట్టీ నిర్మాణం చేపట్టి మత్స్యకారులకు ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసి పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.

## రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వం ధ్యేయం : రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ



రాజాం (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వం ధ్యేయమని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తెలిపారు. మండలంలోని అప్పలగ్రహారం నుంచి మంతిన మల్లయ్యపేట వరకు, జీఎన్ పురం నుంచి బూరాడపేట వరకు, ఎంఆర్ అగ్రహారం నుంచి కొత్తూరు రామచంద్రపురం వరకు, శ్రీహరినాయుడుపేట జంక్షన్ నుంచి కొండగూడెం వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదదాడిని ఖండించి, రెండు నిమషాలు మౌనం పాటించారు. అనంతరం వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్ల అప్పలనాయుడు, కోండ్రు జగదీష్, వల్లూరు గణేష్, గట్టి భాను, రఘు, గురవాన నారాయణరావు, సమతం శ్రీను, చెలికాని మహేష్, రావు రవీంద్ర, దుప్పలపూడి శ్రీను, దూబ ధర్మారావు, మొయ్యి నారాయణప్పుడు పాల్గొన్నారు.

## మే ఒకటో తేదీన 90 వేల మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలో మే ఒకటో తేదీన 90 వేల మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికే 30 వేల మందికి ఇస్తున్నట్లు చెప్పారు. నగరంలో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో భర్త చనిపోతే భార్యకు నగదు అందించాలంటే ఆరు నెలలు పట్టేదని, కొన్నిసార్లు అనర్హులుగా చూపిస్తూ ఇబ్బంది పెట్టేవారని విమర్శించారు. తాము వచ్చాక వెంటనే అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 50 ఎంఎస్‌ఎంఈ పార్కులు రానున్నాయని, వచ్చే నెల 1న సీఎం చంద్రబాబు నెల్లూరు జిల్లాలో ప్రారంభిస్తారన్నారు. రెండేళ్లలో అన్ని నియోజకవర్గాల్లోనూ తీసుకొస్తామన్నారు. విజయనగరానికి సూక్ష్మ పరిశ్రమలు రానున్నాయన్నారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పాల్గొన్నారు.

## విశాఖలో ప్రారంభమైన ఆంధ్రా యూనివర్సిటీ ఉత్సవాలు

పెదవాల్తేర్ (విశాఖ): ఆంధ్రా యూనివర్సిటీలో శతాబ్ది ఉత్సవాలు ప్రారంబమయ్యాయి. ప్రారంభోత్సవంలో భాగంగా బీచ్ రోడ్డులో వాక్ నిర్వహించారు. ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం నుంచి కన్వెన్షన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. వర్సిటీ వీసీ పి. రాజశేఖర్, వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమన్వయంతో విశాఖలో నిర్మించిన అంబేడ్కర్ శతాబ్ది అలుమ్ని భవనాన్ని చంద్రబాబు ప్రారంభించారు. రూ.50 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టారు.

## ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను దారుణంగా హత్య చేసిన కుమారుడు



విజయనగరం (చైతన్యరథం): ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను దారుణంగా హత్య చేశాడు ఒక వ్యక్తి. ఈ దారుణ ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపూరికల్లాలులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తన తల్లిదండ్రులు ఆస్తిలో చెల్లికి వాటా ఇవ్వడంతో రాజశేఖర్ అనే వ్యక్తి వారిపై కక్ష పెంచుకున్నాడు. ఈ విషయంపై కుమారుడితో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. కుమార్తెకు ఇచ్చిన భూమిని చదును చేస్తుండగా తనను అడ్డుకోవడంతో తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం అప్పలనాయుడు (55), జయ (45)లను ట్రాక్టర్తో ఢీకొట్టి చంపాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రైతుల సేవలో కూటమి ప్రభుత్వం

## కోటి రూపాయలతో మూడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సేవలోనే పనిచేస్తుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన మన రైతు, మన రామానాయుడు, కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలంలో మూడు గ్రామాల్లో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలకొల్లు రూరల్ గ్రామంలో 17.69 లక్షలతో పెద గరువు, ఆవ డ్రైన్ బ్రిడ్జ్ దగ్గర ఆవ మీడియం డ్రైన్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, కొత్తపేట గ్రామంలో 37 లక్షలతో దిగమర్రు చానెల్ పై రహదారి గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, పెదమామిడిపల్లి గ్రామంలో 11 లక్షలతో దిగమర్రు చానెల్‌పై రహదారి గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, మరో 17.69 లక్షలతో హెచరి దగ్గరలో రాయల కోడు మైనర్ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 16 లక్షలతో హెచరి దగ్గరలో రాయల కోడు మైనర్ తవ్వు పనుల ప్రారంభానికి పూజలు జరిపి పనులు మొదలు పెట్టించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు స్వాగతం పలికారు. ఆయన మోటార్ సైకిల్ పై పర్యటిస్తూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ 9 నెలల్లో పాలకొల్లు నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి రూ.42 కోట్లతో రైతులకు అవసరమైన పనులను పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. రాష్ట్రంలో నిధులు సమస్య ఉన్నప్పటికీ దశలవారీగా ప్రతిరోజు రైతు పనులను ప్రారంభిస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులకు అవసరమైన గ్రావెల్ రహదారు నిర్మాణాలను చేపట్టామని నేడు మళ్ళీ ఆ రోడ్లపై రోడ్లు వేస్తున్నామని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని పట్టించుకోలేదన్నారు. పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే విధంగా రాష్ట్రంలోనే పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నానని చెప్పారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల కలయికతో పది నెలల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేశామని, ముఖ్యంగా దేశంలో అత్యధిక మందికి పెద్ద మొత్తంలో పెన్షన్ అందిస్తున్న ఘనత సాధించమన్నారు. భర్త చనిపోతే భార్యకు తక్షణం పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టేయమన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. పదివేల నుంచి 20,000కు పెంచి ఇస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మానవత్వం ఉన్న ప్రభుత్వంగా పనిచేస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, పెచ్చెటి బాబు, జీవి, బోనం నాని, ఉన్నమట్ల కబర్ది, తులా రామలింగేశ్వరరావు, దొడ్డ శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట మండల ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం) : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగ్గంపేట మార్కెట్ కమిటీ భవనంలో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ప్రారంభించారు. రెడ్ క్రాస్ డాక్టర్ పరాసార ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నదానం చేస్తే ఆరోజు ఆకలి తీరుతుందని, విద్యాదానం చేస్తే మంచి ప్రయోజకులు అవుతారని, కానీ ప్రమాదంలో గాయపడి రక్తం కోసం ఎదురుచూస్తున్న వారికి రక్తదానం చేసి మీరందరూ ప్రాణదాత అవుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యంతో జీవనం సాగించవచ్చని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూ నాగబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎమ్మార్వో శ్రీరామ్, సిడిపిఓ పూర్ణిమ, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పివీ) పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, యుటిఎఫ్ నాయకులు సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

# మహిళ సంరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

## ●మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల...



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు కడియం మండల పరిషత్ కార్యాలయం నందు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కుట్టు మిషన్ (టైలరింగ్) కేంద్రాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... మహిళలందరికీ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, వారి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కడియం మండలంలో 249 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, వీరందరికీ 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఒకప్పుడు మహిళ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కల్పించాలి అని లక్ష్యంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని, ఆ తరువాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించి మహిళలు స్వయం ఉపాధితో జీవించే విధంగా ఎన్నో కార్యచరణలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహిళ సంఘాల వారికి ఎంతో చేయూతనిస్తుందని, 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించి వారి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని, మహిళలు సొంతంగా ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఈ కేంద్రం నందు ట్రైనింగ్ తీసుకుంటున్న వారందరూ వృత్తి నైపుణ్యాన్ని బాగా పెంపొందించుకోవాలని, సొంతంగా ఉపాధి పొందే విధంగా శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లాలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఆర్ అండ్ బి రోడ్ల పురోగతిపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శనివారం జిల్లా అధికారులతో పోర్టును సందర్శించి సమీక్ష నిర్వహించారు. పోర్టుల సందర్శన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన మంత్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోర్టులు భూసేకరణ, నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి చర్చించారు. జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల పురోగతి, వాటి స్థితిగతులు, భూసేకరణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి శాఖ, పోర్టుల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొండంగి మండలం పెరుమాళ్లాపురం కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ పనులను మారిటైమ్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య, పోర్ట్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు.

# రాయితీలు, యంత్ర పరికరాలు, ఎరువులు, విత్తనాలు రైతులకు సకాలంలో అందించండి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యేలోపు భూసారపరీక్షలు పూర్తిచేసి, భూములకు సంబంధించిన పూర్తిసమాచారంతో రైతాంగానికి కార్డులు అందించాలని, వేసవిలో ఉద్యానపంటలు, అపరాల సాగును ప్రోత్సహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ శాఖాధికారులు, రైతుసేవా కేంద్రాల సిబ్బందితో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమిప్రభుత్వం వచ్చినప్పటినుంచి రైతులకు ప్రభుత్వపరంగా అందిన సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, యంత్రసామగ్రి, ఇతరత్రా సాయానికి సంబంధించిన వివరాలపై మాజీమంత్రి సిబ్బందిని ప్రశ్నించారు. అన్నిగ్రామాల్లో భూసార పరీక్షలు పూర్తిచేసి, సేంద్రియ వ్యవసాయానికి అనువైన నేలల్లో జీరో ఫార్మింగ్ ను ప్రోత్సహించాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే యాంత్రీకరణ పరికరాలు, వివిధరకాల పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్ల కోసం రైతులు అందించిన దరఖాస్తులన్నీ వెంటనే క్లియర్ చేయాలని, అర్హత ఉన్న ప్రతి రైతుకు తాను కోరినవి అందేలా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు యంత్రసామగ్రి, ఇతర పరికరాలు అందించినట్టు వ్యవసాయ సిబ్బంది ప్రత్తిపాటికి తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా జరిగే పత్తికొనుగోళ్లు పంటపూర్తయ్యేవరకు కొనసాగేలా చూడాలని, ఏ ఒక్కరైతువద్ద పత్తినిల్వలు లేకుండా గిట్టుబాటు ధరకు కొనాలని మాజీమంత్రి చెప్పారు. వాణిజ్యపంటలు వేసే రైతులు ఎక్కువ పెట్టుబడులతో నష్టపోతున్నారని, ఖర్చుతగ్గించేలా వారిని చైతన్యపరచాలన్నారు. మిరప, పొగాకు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యవసాయశాఖ ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని, రైతులకు నష్టం లేకుండా అన్నిచర్యలు చేపట్టాల్సిన బాధ్యత వ్యవసాయ సిబ్బందిపై ఉందని ప్రత్తిపాటి తెలిపారు. వాణిజ్యపంటల సాగు నుంచి రైతుల్ని తక్కువఖర్చుతో ఎక్కువ దిగుబడి అందించే పంటలవైపు మళ్లించాలన్నారు. ఈ క్రాప్ నమోదు సకాలంలో పూర్తిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల్ని సిబ్బంది తమ అనుభవం, పనితీరుతో అధిగమించాలని మాజీమంత్రి సూచించారు.

# దివ్యాంగుడిని గౌరవించిన మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మానవీయతకు చిరునామాగా నిలిచారు. తెనాలి క్యాంపు కార్యాలయంలో వచ్చిన ఓ దివ్యాంగుడు తన సమస్యలను అర్జీ రూపంలో అందించేందుకు రాగా, మంత్రి స్వయంగా నేలపై కూర్చుని ఆ దివ్యాంగుడిని సమస్యను ఆలకించారు. అర్జీని స్వీకరించిన అనంతరం సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అపరిష్కృత సమస్యలకు ప్రజాదర్బార్‌ని సద్వినియోగం చేసుకోవాలి: చీఫ్ విప్ జీవీ

**●ప్రజాదర్బార్ సందర్భంగా ప్రజలకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): ప్రజలకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వచ్చే వారం నుంచి ప్రతిశుక్రవారం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ ఉంటుందని, తానే ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రకటించారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ సందర్భంగా ఈ మేరకు వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను నేరుగా విన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునే దిశగా ఆదేశాలు జారీ చేశారు. వివిధ అంశాలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటన్నింటినీ పరిశీలించి, పరిష్కారాలు సూచించామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు, ఉద్యోగులు చొరవ చూపాలని కోరారు. ప్రజాదర్బార్ ఉన్నది ప్రజాసమస్యల పరిష్కారానికే అని, ఆ విషయం గమనించి ప్రజలు సంతోషంగా ఉండేలా అధికారులు చొరవ తీసుకుని పనిచేయాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వ యంత్రాంగం ముందుండేలా చూడాలని కలెక్టర్‌ను కూడా కోరామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే అందరి ఏకైక అజెండా కావాలన్నారు. ప్రజాదర్బార్ నుంచి వచ్చే ప్రజల వినతులను పెడచెవిన పెట్టిన వారి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలవరం-బనకచర్లలో భాగంగా బొల్లాపల్లి వద్ద వచ్చే జలాశయంతో నియోజకవర్గం కరవు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అయిదేళ్లు పాటు ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా, ఒక్క ఎకరాకు నీరివ్వకుండా రైతులకు తీరని ద్రోహం చేసిన పార్టీ వైసీపీ మండిపడ్డారు. రైతుల ఆర్థిక పురోగతికే ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానం లక్ష్యం పెట్టుకున్నారని, బొల్లాపల్లి రిజర్వాయర్ వచ్చి పల్నాడు కరవు తీర్చడం ఆయనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఇసుక దోపిడిలో మాజీ ఎంపీ కేశినేని నానికి వాటాలు

**●రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేక నానికి కడుపు ఉబ్బరం, కళ్లు మంటలు**

**●నానికి ఈనో ప్యాకెట్, ఐ డ్రాప్స్ పంపించిన గొట్టుముక్కల**



విజయవాడ (చైతన్యరథం): జగన్ పాలనలో ఒక మాఫియాగా ఏర్పడి ఇసుకను బకాసురులుగా దోచుకున్నారని, 2019 నుంచి 2024 వరకు నాని ఎంపీగా వున్న సమయంలో జగన్ పాలనలో ఇసుక సామాన్యులకు అందుబాటులో లేకపోవటంతో పనులు లేక 64 మంది భవననిర్మాణ ఆత్మహత్య చేసుకున్నారని ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ పాలనలో టన్ను ఇసుక 2000 నుంచి 2400 రూపాయల వరకు అమ్ముకున్నారని, అప్పుడు సోషల్ మీడియాలో జగన్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టలేదు? జగన్ దగ్గర ఎంత కమీషన్ పుచ్చుకున్నావు. మాజీ ఎంపి నాని గళం ఆ ఇసుక దోపిడి వాటాలు తీసుకోవటం వల్లే మూగబోయిందిని అఅన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్‌తో కలిసి వ్యాపార భాగస్వామిగా నాని చేసిన అరాచకాలు విజయవాడ పార్లమెంట్ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకోవటానికి జగన్ వదిలిన బాణంగా ఎంపి కేశినేని శివనాథ్‌పై మాజీ ఎంపి కేశినేని నాని సోషల్ మీడియాలో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గొట్టుముక్కల రఘురాజు శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకురావటంతో భవన నిర్మాణ కార్మికులకి పనులు దొరికి ఆనందంగా వుంటే నాని ఎందుకు చూసి ఓర్వలేకపోతున్నాడో అర్థం కావటం లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు యాష్‌కి టెండర్లను పిలిచి పారదర్శకంగా చేస్తుంటే కళ్ల మంటలతో కళ్లు వుండి గుడ్డి వాడిగా యాష్ దోపిడి జరుగుతుందంటూ అసత్య ప్రచారం చేస్తున్నాడన్నారు. అందుకే నానికి కడుపు ఉబ్బరం, కళ్ల మంటలు తను పంపిస్తున్న ఈనో ప్యాకెట్, ఐ డ్రాప్స్ వాడి తగ్గించుకోవాలని సూచించారు. తన ప్రయోజనాల కోసం స్వార్థపూరిత ఆలోచనలు చేసే కేశినేని నాని విజయవాడ అభివృద్ధిని మాత్రమే కాదు, ప్రజలను, టిడిపి కార్యకర్తలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. శ్రమ ఒకరు పడితే చివరిలో వచ్చి పేరు తాను కొట్టేసేవాడని, కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ విషయంలో కూడా అదే జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ కోసం ఉద్యమాలు చేస్తే...చివరలో వచ్చి అంతా తనే చేసినట్లుగా క్రెడిట్ దక్కించుకున్నాడని తెలిపారు. ఇలాంటి వ్యక్తి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎంపి కేశినేని శివనాథ్ పై పెడుతున్న పోస్టులు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు వుందని ఎద్దేవా చేశారు.

# మీలో ఒకడిగా ఉంటూ... సమస్యల పరిష్కారానికి దృష్టిపెడతా

**● కాలినడకన వార్డులో పర్యటిస్తూ... ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): మీలో ఒకడిగా...సామాన్యుడిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 28వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రాము మీకోసం మీ వెనిగండ్ల ఉదయపు పర్యటన నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే.... కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమినేతలతో కలిసి కాలినడకన వార్డులోని.... ఇందిరా నగర్ కాలనీ ,న్యూ ఇందిరా నగర్ కాలనీ, వాంబే కాలనీ, విజయవాడ రోడ్డు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. 28వ వార్డులో రోడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే రాము త్రాగునీరు మరియు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.... గుడివాడలో సమస్యల పరిష్కారానికి నాంది పలికామన్నారు. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టే దిశగా కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్ల సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల రోడ్ల పనులు ప్రారంభమవుతాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, సామాన్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

# ఇసుక గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదు : దూండి రాకేష్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం అమల్లో వుంటే ఇసుక దోపిడి జరుగుతోందంటూ అసత్య ఆరోపణలు చేస్తున్న విజయవాడ మాజీ ఎంపి కేశినేని నాని గత ప్రభుత్వంలో లారీ ఇసుక రూ.లక్ష పెట్టి కొన్నారు. ఆ సమయంలో ఎందుకు ప్రశ్నించలేదు? దీనికి సమాధానం చెప్పే ధైర్యం కేశినేని నానికి ఉందా..? అంటూ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్ ప్రశ్నించారు. దమ్ముంటే ఈ విషయాలపై, కేశినేని నాని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మాజీ ఎంపి కేశినేని నాని సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపి కేశినేని శివనాథ్‌పై చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ శనివారం విద్యాధరపురంలోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దూండి రాకేష్ మాట్లాడుతూ... గత ఐదేళ్ల ఇసుక దోపిడి వల్ల లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. టీడీపీ ఎంపీగా ఉన్న సమయంలో కేశినేని నాని జగన్ ను ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఆ రోజైనా..ఈరోజైనా జగన్మోహన్ రెడ్డికి కేశినేని నాని కోవర్టు అన్నారు. ఇసుక గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదన్నారు. తాను రాజకీయలకు దూరం అంటూనే రాజకీయ నాయకుల గురించి ట్వీట్ చేస్తున్నాడు..తను ఏ పార్టీ నాయకుడో కండువా వేసుకొని చేప్పే దమ్ము , ధైర్యం కేశినేని నానికి ఉన్నాయా? అంటూ ప్రశ్నించారు. ఎపి జెన్ కో ఫ్లై యాష్ కోసం టెండర్ కి పలిచింది..ఆ టెండర్ ఎవరైనా వేసుకోవచ్చు అన్నారు. ఈ విషయం పబ్లిక్ డొమైన్‌లో వుందన్నారు. కేశినేని నాని క్లీనర్ కి ఎక్కువ.. ఓనర్ కి తక్కువ.. మీడియా ముందుకు వచ్చే దమ్ము లేదు. జగన్ పబ్జీ అడుతున్నట్లు కేశినేని నాని కూడా ఫోన్ లో గేమ్స్ లేదా ట్వీట్టర్ లో పోస్టు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. నాని ఎంపీగా ఉన్న సమయంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడిపారన్నారు. ఎంపీగా చంద్రబాబునాయుడు అవకాశం ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కేశినేని నాని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఏ రీచ్ లో అక్రమాలు జరుగుతున్నాయో నిరూపించగలరా? ఎన్టీఆర్ జిల్లాలో ఉచిత ఇసుకపై బహిరంగ చర్చకు కేశినేని నాని సిద్దమా...? ఎన్డీయే కూటమి ఉచిత ఇసుక ఇస్తుంటే కేశినేని నానికి కనబడట్లేదా? అంటూ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య : మన్నవ

గుంటూరు (చైతన్యరథం): కాశ్మీర్ పహల్గమ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడిని ఖండిస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో ఉగ్రదాడిలో మరణించిన మృతులకు సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఏర్పాటు చేసిన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండ దేశం మొత్తాన్ని కన్నీటి సంద్రంలో ముంచి వేసిందని, ఈ దాడిలో 28 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాద దాడులకు కచ్చితంగా భారత ప్రభుత్వం సమాధానం చెబుతుందని అన్నారు. 140 కోట్ల జనాభా ఈ ఉగ్ర దాడి వ్యతిరేకంగా కలిసికట్టుగా భారత ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.




# సిఎం చొరవతో ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటో అందజేసిన కలెక్టర్



యర్రగొండపాలెం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన వెన్న వెంకట్‌రెడ్డి వారి జీవనాధారం కోసం ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటో ఇవ్వవలసిందిగా సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. సదరు ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, గనులు మరియు దివ్యాంగుల శాఖ సమన్వయంతో సదర ఆటోను కొనుగోలు చేసి, లబ్దిదారుడికి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఏడి మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జి అర్చన మరియు ముఖ్య ప్రణాళిక అధికారి మరియు సమాచార సాంకేతిక అధికారలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు పెద్ద వ్యాపారులుగా రాణించాలి

**అదే సీఎం సంకల్పమన్న మంత్రి నారాయణ**
**ఎన్నికల ముందు చెప్పినట్టుగా దుకాణాలు పెట్టించి వ్యాపారాలు చేయిస్తాం**
**కంప్యూటర్‌పై అవగాహన కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తాం**
**పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నెల్లూరు లో స్మార్ట్ స్ట్రీట్ ను ప్రారంభించనున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండర్స్‌కు మూడు రోజులు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సాధారణంగా చేసే చిన్న చిన్న వృత్తులు కాకుండా పెద్ద పెద్ద వ్యాపారాలు చేసే స్థాయికి ఎదగాలనేదే తన అభిమతమన్నారు. వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలంటే కంప్యూటర్‌పై కనీస అవగాహన ఉండాలన్నారు. అందుకు అవసరమైతే నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని ముఖ్యమంత్రి నమ్మకమన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు డ్వాక్రా, మెప్మా మహిళలకు 2500 కోట్ల విలువ చేసే ఇసుక వ్యాపారాన్ని అందించమని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నెల్లూరు నగరంలోని నిరుపేదలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతానని, వెయ్యి మందితో దుకాణాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి దశలో 163 మంది వీధి వ్యాపారులను ఎంపిక చేసి వారితో దేశంలో ఎక్కడాలేనివిధంగా స్మార్ట్ బజార్లను నిర్వహింపచేస్తున్నామన్నారు. వ్యాపారస్తుల కోసం అవసరమైన సబ్సిడీలు, రుణాలు, సోలార్ పవర్ అందజేయడమే కాకుండా వారికి వ్యాపారంలో మెళకువలు తెలియజెప్పేందుకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం అందించామన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద వ్యాపారాలు చేయాలనే దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన 163 మందికి బ్యాచ్ ల వారీగా నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్‌లో ప్రాథమిక శిక్షణ సైతం అందిస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ మొబైల్ లో మనమిత్ర యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలనీ, దాని ద్వారా ప్రభుత్వ సేవలను పొందటమే కాకుండా మున్సిపాలిటీలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సైతం యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ , మెప్మా పీడీ రాధమ్మ, మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, స్టేట్ మిషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సుధీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.






# నిబద్ధతకు నిదర్శనం సీఎం చంద్రబాబు

**మత్యకారుల సేవలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి**
**కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ధన్యవాదాలు**



కావలి, (చైతన్యరథం): ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ వేట నిషేధకాల భృతి రూ. 10 వేల నుండి 20వేలకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కావలి ఎమ్మెల్యే కావలి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గంగపుత్రులకు వేట నిషేధకాల భృతి పంపిణీ కార్యక్రమం స్వయంగా చేపట్టడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తానని నారా చంద్రబాబునాయుడు మాటిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచిన భృతిని స్వయంగా పంపిణీ చేయాలని నిర్ణయించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నిబద్ధతకు నిదర్శనమన్నారు. రూ. 258. 356 కోట్ల నిధులు ముందుగానే విడుదల చేశారన్నారు. నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో రూ. 20 వేలు చొప్పున జమవుతాయన్నారు. మొత్తంగా 1,29,178 మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

# రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా వీఆర్ హైస్కూల్

**పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): స్థానిక వీఆర్ హైస్కూల్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. వీఆర్ హైస్కూల్‌లో చేపట్టాల్సిన, చేపట్టిన పనులపై మంత్రి క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తాను ఇదే హైస్కూల్‌లో చదివిన అనుభూతిని గుర్తు చేసుకున్నారు. అనంతరం మున్సిపల్ జూనియర్ కాలేజీ లో స్కిల్ డెవలప్‌మెంట్ విభాగంలో శిక్షణ పొందున్న విద్యార్థినులకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థినులతో శిక్షణ పొందిన విధానాన్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ హైస్కూల్ నుంచి డిగ్రీ వరకూ తన విద్యాభ్యాసం వీఆర్స్ లోనే సాగిందని తెలిపారు. విద్యా విధానానికి ఆదర్శప్రాయంగా వీఆర్ విద్యాసంస్థలు కొనసాగాయన్నారు. అయితే 6000 విద్యార్థులు ఉన్న వీఆర్ హైస్కూల్‌ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల సమయంలో వీఆర్ హైస్కూల్ ని పునః ప్రారంభిస్తానని ఇచ్చిన హామీకి కట్టుబడి ఆ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వైసీపీ హయాంలో మూసేవేసిన వీఆర్ హైస్కూల్ ను ఆధునీకరిస్తున్నామన్నారు. వీఆర్ హైస్కూల్‌ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దుతామని మాటిచ్చారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పేద పిల్లలకు మాత్రమే వీఆర్ హైస్కూల్‌లో ఆడ్మిషన్ కల్పిస్తామని చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ తో సహా విద్యకు సంబంధించి సకల సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత భోజన వసతి కూడా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు విద్యాభివృద్ధికి సంపూర్ణ మద్దతు ఇచ్చారని మంత్రి నారాయణ తెలియజేశారు. మరో నెలరోజుల్లో అన్నీ వసతులతో వీఆర్ హైస్కూల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి చెప్పారు.



# భక్తుల మనోభావాలను కాపాడాలి

**వేదగిరి లక్ష్మీనరసింహ ఉత్సవ కమిటీ పిలుపు**

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఆర్డీఓ, పోలీస్ తదితర వివిధ శాఖల అధికారులతో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల సంబంధిత అధికారులు తూచా తప్పకుండా వారికి కేటాయించిన విధులను సక్రమంగా పాటించాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం త్వరగా అయ్యే విధంగా చూడాలన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఫెస్టివల్ కమిటీ చైర్మన్, సభ్యులు ఈఓ అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, దేవరపాలెం గ్రామం ఉప సర్పంచ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు బాబు, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఫెస్టివల్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ వారందరికీ పార్టీలో పదవులు

**ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్‌బాబు పాల్గొన్న వేములకొండ శ్రీనివాస్**

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో నియోజకవర్గంలో 91శాతంతో జిల్లాలో 2వ స్థానంలో నిలిచామన్నారు. రానున్న వారం రోజుల్లో పార్టీ అంతర్గత కమిటీలు, గ్రామ కమిటీలు పూర్తి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి అర్హులైన వారికే పార్టీ పదవులను నియమించుకోవాలని నాయకులను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలలో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# క్రీడా సేవల్లోనూ ఆర్డీటీ ఆదర్శమే

## నిర్మాణంలోని మైదానాలను పరిశీలించిన మంత్రి మండిపల్లి

మడకశిర, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా మడకశిర మండలంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాలను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యుత్తమమైన నాణ్యత ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మించడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఫుట్ బాల్ స్టేడియం, వాలీబాల్, కబడ్డీ క్రీడ మైదానాలను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థ నిర్వాహకులను అభినందించారు.



# ఈదురుగాలుల బాధిత రైతులను ఆదుకోవాలి

## అధికారులను కోరిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, సబ్సిడీ పై అందించే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాల పంపిణి వంటి అంశాలపై చర్చించారు. బీసీ, ఎస్సి కార్పొరేషన్ లోన్ల మంజూరులో నిర్ణిత సమయానికి టార్గెట్ ను చేరుకోవాలని, ఎస్సి కార్పొరేషన్ లోన్లు కేటాయించిన యూనిట్లు ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవి కాలం కావటంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని, తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించను

## మునిసిపల్ అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం

పుట్టపర్తి, చైతన్యరథం): ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టపర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవిలో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని అన్నారు. మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉంటే కనీసం ప్రజలకు అవసరమయ్యే త్రాగు కూడా అందించలేకపోవడం దారుణమని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పెద్ద కమ్మవారిపల్లి నాగుల కట్ట శిల్పారామం కాలనీ తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని కనీసం మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. మీ నిర్లక్ష్యం పై మున్సిపల్ శాఖ మంత్రి ,ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. త్రాగునీటి కోసం కొన్ని మోటర్లు ఆదనంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు శిల్పారామం కాలనీలో కొత్త బోరు వేసి 3 మాసాలు కావస్తున్నా బోరు మోటారు, పైపులు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇస్తే మున్సిపల్ అధికారులు కొత్త మోటర్ ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ప్రధాన నగర వీధులతోపాటు కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా పుట్టపర్తిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణితోనే పుట్టపర్తి మున్సిపాలిటీ పై నిత్యం ఏదో రూపకంగా ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇలాగైతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు తీవ్రంగా మందలించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు గంగన్న ,బెస్త చలపతి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రామారావు, సోమ కోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, కృష్ణ ప్రసాద్, శుభాచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ లక్ష్యం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి

మడకశిర, (చైతన్యరథం): ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ లక్ష్యమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మడకశిర పట్టణంలో కదిరి డిపోకు చెందిన రెండు కొత్త బస్సులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని కొత్త బస్సులు ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరం మేరకు బస్సులు కొనుగోలు చేసి వినియోగిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు.రోజులలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందిస్తామన్నారు. మారు మూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు నడపడానికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా కదిరి డిపోకు చెందిన 2, నూతన ఆర్టీసీ బస్సులను మడకశిర పట్టణంలో ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి కొత్త బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు.







# కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా కాగడాల ప్రదర్శన

ధర్మవరం, (చైతన్యరథం): జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ టీడీపీ నాయకులు శుక్రవారం కాగడాలతో పట్టణంలో శాంతిర్యాలీ నిర్వహించారు. కళాజ్యోతి సర్కిల్‌కు చేరుకుని అక్కడ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు చింతలపల్లి మహేశచౌదరి, పరిశే సుధాకర్, చింతపులుసు పెద్దన్న, రాంపురం శీన, అంబటి సనత, పల్లపు రవీంద్ర, అద్రమహేశ, బొట్టుకిష్ట,జింకల రాజన్న, సాయి, చిన్నూరు విజయ్‌చౌదరి పాల్గొన్నారు.

# పకడ్బందీగా బిడ్డను సంరక్షించుకోవాలి

## గర్భిణులకు పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి సూచన

పుట్టపర్తి, (చైతన్యరథం): మున్సిపాలిటీలోని జానకీ రామయ్యా కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార పక్షోత్సవాల వేడుకల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. మహిళలు గర్భస్థ సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకొని బిడ్డ సంరక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 15 మంది గర్భిణులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం నిర్వహించారు.







పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు టౌన్ పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్

# జమ్ముకశ్మీర్‌లో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు పేల్చివేత

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్న పోలీసులు వారి ఇళ్లను కూల్చేస్తున్నాయి. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. లష్కరే తోయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు, అనుమానితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ క్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసం చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేశాయి.

షోపియాన్లోని చోటిపారా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేశాయి. ఇతడు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఉగ్ర సంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడని అధికారులు వెల్లడించారు.

కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో యాక్టివ్ టెర్రరిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసం చేశారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశారు. 2023 జూన్ నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తించారు.



కుల్గాంలోని ముల్తాన్ ప్రాంతంలో ఉగ్రవాది అహ్సాన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహ్సాన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్ర శిక్షణ తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కశ్మీర్ లోయలోకి తిరిగొచ్చి ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు పేర్కొన్నాయి.

ఇక, పుల్వామాలోని కాచిపారా ప్రాంతంలో హరీస్ అహ్మద్ అనే ముష్కరుడి ఇంటినీ బాంబులతో కూలగొట్టారు. ఇతడు కూడా 2023 నుంచి లష్కరే తరపున యాక్టివ్‌గా పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరందరిపైనా ఇప్పటికే కేసులు నమోదైనట్లు అధికారిక వర్గాల సమాచారం.

కాగా.. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఒకడైన ఆదిల్ హుస్సేన్ థోకర్, మరో ఉగ్రవాది ఆసిఫ్ షేర్ ఇళ్లు ఇంతకుముందే నేలమట్టమైన సంగతి సంగతి తెలిసిందే. వేర్వేరు పేలుడు ఘటనల్లో ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. వారి ఇళ్లల్లో అప్పటికే బాయిలు అమర్చి ఉన్నాయని, భద్రతా బలగాలను ట్రాప్ చేయడం కోసమే వాటిని యాక్టివేట్ చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

### ఇద్దరు ఉగ్ర అమచరుల అరెస్టు..

మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

# గుజరాత్‌లో భారీగా తనిఖీలు

## 1000 మంది బంగ్లా అక్రమ వలసదారుల గుర్తింపు



అహ్మదాబాద్: జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించారు. అన్ని రాష్ట్రాల నిఘా ఏజెన్సీలు అప్రమత్తవమై వలసదారులపై ప్రత్యేక నిఘా పెట్టాయి. ఈ క్రమంలోనే గుజరాత్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్లో 1000 మందికిపైగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా తప్పుడు ధ్రువపత్రాలతో రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘవి వెల్లడించారు.

శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి రాష్ట్రంలోని పలు నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే అహ్మదాబాద్లో 890 మందిని, సూరత్లో 134 మందిని అదుపులోకి తీసుకున్నట్లు హోంమంత్రి తెలిపారు. వీరంతా పశ్చిమ బెంగాల్‌లో సరిహద్దులు దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అక్కడ ఫోర్జరీ ప్రతాలు సంపాదించి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లినట్లు తెలిపారు. దీనిపై హర్ష్ సంఘవి మాట్లాడుతూ వీరిలో చాలా మంది డ్రగ్స్, మానవ అక్రమ రవాణా వంటి నేరాల్లో అనుమానితులుగా ఉన్నారన్నారు. ఇటీవల నలుగురు బంగ్లాదేశీయులను అరెస్టు చేయగా.. వారిలో ఇద్దరు అలఖైదా స్లీపర్ సెల్స్‌తో కలిసి పనిచేస్తున్నట్లుగా గుర్తించాం. ఈ క్రమంలోనే తాజాగా భారీ ఆపరేషన్ చేపట్టాం. వీరందరి పత్రాలను పరిశీలించిన తర్వాత.. త్వరలోనే దేశం నుంచి పంపిస్తామన్నారు. ఇక, రాష్ట్రంలో పాక్ జాతీయులు ఎవరైనా ఉంటే.. కేంద్రం తీసుకున్న నిబంధనల ప్రకారం వారు కూడా వెంటనే గుజరాత్‌ను వీడాలని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేకంగా దేశంలో ఉండే వారిపై న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వలసదారులు వెంటనే పోలీసులకు లొంగిపోవాలని సూచించారు.

# విద్యార్థి వీసాపై పాకిస్థాన్‌కు.. అక్కడ ఉగ్రవాద శిక్షణ

## - పహల్గాం ముష్కరుడి నేపథ్యం

శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాం మారణహోమానికి సంబంధించి కీలక విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఉగ్రదాడిలో కీలక నిందితుడైన ఆదిల్ అహ్మద్ థోకర్ గురించి మరింత ముఖ్య సమాచారం తెలిసింది. ఇతడు పాకిస్తాన్‌లో శిక్షణ తర్వాత భారత దేశానికి తిరిగి వచ్చి ఇతర ఉగ్రవాదులతో సమన్వయం చేసుకుని, పర్యాటకులపై దాడికి పాల్పడ్డట్టు తెలుస్తోంది. చదువుకోవాల్సిన వయసులో ఉగ్రవాద భావజాలానికి ప్రేరేపితుడయిన ఆదిల్ పొరుగు దేశం వెళ్లి ఉగ్రవాద శిక్షణ తీసుకున్నాడు. తిరిగొచ్చి సొంత గడ్డపైనే అకృత్యాలకు పాల్పడ్డాడు.

20 ఏళ్ల ఆదిల్ థోకర్ ది అనంత్‌నాగ్ జిల్లాలోని బిజిబెహారాకు సమీపంలోని గురీ అనే చిన్న గ్రామం. యుక్తవయసులో ఉండగానే పలు నిషేధిత ఉగ్ర సంస్థలకు చెందిన ముష్కరులతో సన్నిహితంగా తిరిగేవాడు. 2018లో దక్షిణ కశ్మీర్లో జరిగిన ఓ ఉగ్రవాది అంతిమయాత్రలో పాల్గొన్నాడు. అదే ఏడాది పాక్‌నుంచి విద్యార్థి వీసా సాధించి వాఘా సరిహద్దు దాటాడు. ఆ తర్వాత బాహ్య ప్రపంచానికి కన్పించకుండా పోయాడు. దాదాపు 8 నెలల పాటు కుటుంబంతోనూ మాట్లాడకుండా అజ్ఞాతంలో గడిపాడు. అతడిపై ఇంటలిజెన్స్ ఏజెన్సీలు నిఘా పెట్టినా ఏ ఫలితం లేకపోయింది. అయితే, ఆ సమయంలో అతడు లష్కరే తోయిబా సంస్థలో చేరినట్లు ఆ తర్వాత నిఘా వర్గాలు గుర్తించాయి. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' శిక్షణ తీసుకొని టాప్ కమాండర్లపక్కన పనిచేసినట్లు తెలిపాయి.

### గతేడాది అక్రమంగా దేశంలోకి తిరిగొచ్చి..

2024 చివర్లో ఆదిల్ భారత్‌కు తిరిగొచ్చాడు. అధికారిక మార్గాల్లో కాకుండా పూంచ్-రాజౌరీ సెక్టార్లోని నియంత్రణ రేఖను దాటి అక్రమంగా చొరబడ్డాడు.



అతడి వెంట ముగ్గురు, నలుగురు పాక్ జాతీయులు కూడా వచ్చినట్లు నిఘా వర్గాల సమాచారం. ఈ సెక్టార్లో గుట్టలు, దట్టమైన ఆటవీ ప్రాంతం ఉండటంతో గస్తీ చేయడం కష్టం.నిటారుగా ఉన్న కొండలు, దట్టమైన అడవులు ఇంకా ఎంతోకాలంగా అక్రమ చొరబాట్లకు ఉపయోగపడుతున్న సరిహద్దు ఇది.

అది అనువుగా తీసుకుని ఆదిల్ ఆ సరిహద్దుగుండా దేశంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అతడి వెంట ఉన్న వారిలో హాషీమ్‌ముసా అలియాస్ సులేమాన్ కూడా ఉన్నాడు.పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో సులేమాన్ కూడా ఒకడు. సరిహద్దు నుంచి తన స్వస్థలానికి చేరుకొనే సమయంలోనూ ఆదిల్ నిఘా ఏజెన్సీలకు చిక్కకుండా చాలా జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అనంత్‌నాగ్‌లో అతడు అండర్ గ్రౌండ్లో దాక్కొన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ సమయంలో ఓ పాక్ జాతీయుడికి కూడా ఆశ్రయం ఇచ్చాడు. కొన్ని వారాల పాటు స్థానిక టెర్రరిస్ట్ బృందాలతో నిరంతరం సంప్రదింపులు జరిపి పహల్గాం దాడికి కుట్ర రచించినట్లు తెలిసింది.

### భారీ కుట్ర..

అంతర్జాతీయదృష్టిని ఆకర్షించేలా భారీ కుట్రకు ఆదిల్ ప్లాన్ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం అనువైన ప్రదేశం ఎంపిక కోసం స్థానిక ఉగ్ర విభాగాలతో అతడు చర్చించినట్లు సమాచారం. తొలుత రద్దీగా ఉండే టూరిస్టు ప్రదేశాలను ఎంచుకోవాలని అనుకున్నాడు.అయితే,భద్రతా బలగాలకు సవాలుగా ఉండే బైసరన్ లోయ అయితే తప్పించుకునేందుకు వీలు ఎక్కువగా ఉంటుందని దాన్ని ఎంచుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 22, మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో ఆదిల్ సహా కొంత మంది ఉగ్రవాదులు దట్టమైన పైన్ అడవులను దాటుకుని బైసరన్ పచ్చికబయళ్లను చేరుకున్నారు.ఎం-4 రైఫిళ్లు,ఏకే 47తుపాకులతో పర్యాటకులను చుట్టుముట్టారు. పేర్లు అడిగి మరీ అతి సమీపం నుంచి వారిపై కాల్పులు జరిపారు. అనంతరం అంతే వేగంగా అక్కడి నుంచి అటవీ ప్రాంతంలోకి పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆదిల్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. వీరి ఆచూకీ చెప్పినవారికి రూ. 20లక్షల రివార్డు ప్రకటించారు. ముష్కరుల కోసం అనంత్‌నాగ్, పహల్గాం, చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.

# ఉగ్రస్థావరం ధ్వంసం

## - భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయనే నిఘా వర్గాల నిర్దిష్ట సమాచారం మేరకు.. ఉత్తర కాశ్మీర్ జిల్లాలోని సెడోరినాలా ఆటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు.

ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్రపన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.





## ఐదుగురి దుర్మరణం

## ఇరాన్ నౌకాశ్రయంలో భారీ పేలుడు

ఇరాన్‌లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత నగరమైన బందర్ అబ్బాస్ సమీపంలోని షహీద్ రజేయా నౌకాశ్రయంలో భారీ పేలుడు సంభవించింది. ఈక్రమంలోనే ఘటనాస్థలంలో మంటలు చెలరేగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా.. మరో 700 మందికిపైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ప్రస్తుతానికి తెలియరాలేదని చెప్పారు. అయితే, పోర్టులోని కంటెయినర్ల నుంచి పేలుడు సంభవించినట్లు భావిస్తున్నామన్నారు. పేలుడు అనంతరం దట్టమైన పొగలు వెలువడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఘటనాస్థలం నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలో భవనాల అద్దాలు ధ్వంసమైనట్లు నెటిజన్లు చెబుతున్నారు. పేలుడు ధాటికి ఓ భవనం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా.. రజేయా ఓడరేవులో ప్రధానంగా కంటెయినర్ల కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. ఏటా 80 మిలియన్ టన్నుల సరకు ఎగుమతి, దిగుమతి అవుతుంది. స్థానికంగా చమురు ట్యాంకులు, పెట్రోకెమికల్ సౌకర్యాలు ఉన్నాయి.

## విదేశీ విద్యార్థులకు గుడ్ న్యూస్

**-బహిష్కరణపై వెనక్కి తగ్గిన ట్రంప్**





ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందలాది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు /చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవలతీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారువెనక్కి తగ్గింది. ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికిచెందిన న్యాయవాది వెల్లడించారు. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే సెవిస్ (స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది.

# విచారణకు సిద్ధమే! ఏం జరిగినా ఎదుర్కొంటాం..

**పహల్గాం ఘటనపై నోరువిప్పిన పాక్ ప్రధాని**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు.

ఖైబర్ పుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. "పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో



పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం" అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం" అని వ్యాఖ్యానించారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. "భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్టు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్టు ప్రకటించింది.

# విధ్వంసక నౌకను ప్రారంభించిన కిమ్

**కొరియా ద్వీపకల్పంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు**

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ 5వేల టన్నుల సామర్థ్యమున్న విధ్వంసక నౌకను ప్రారంభించారు. అమెరికాతో సహా దాని మిత్రపక్షాలు సంయుక్తంగా సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కిమ్ తన అణుసామర్థ్యాలను పెంచుకొంటున్నట్టు కనిపిస్తోంది. నాంపోలోని పశ్చిమ పోర్టులో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగినట్లు అక్కడి మీడియా కథనాలు వెల్లడించాయి. అందులో 5వేల టన్నుల సామర్థ్యం కలిగిన విధ్వంసక నౌకను కిమ్ ప్రారంభించారు. ఉ.కొరియా తన నౌకాదళాన్ని బలోపేతం చేసుకోవడంలో ఇది మరో పెద్ద ముందడుగని మీడియా సంస్థ పేర్కొంది. ఈ కార్యక్రమంలో కిమ్ మాట్లాడుతూ.. అణు సామర్థ్య బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో సహా వివిధ ఆయుధ వ్యవస్థలను నిర్వహించడానికి దీన్ని రూపొందించినట్లు తెలిపారు. దీన్ని వచ్చే ఏడాది ప్రారంభంలో నౌకాదళానికి అప్పగించనున్నట్లు ఆయన వెల్లడించారు. దక్షిణ కొరియాతో కలిసి అమెరికా అణ్వస్త్ర వ్యూహాలకు పదునుపెట్టడాన్ని ఖండించిన ఆయన.. అవి యుద్ధానికి సన్నాహాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ భౌగోళిక రాజకీయ సంక్షోభం, పరిణామాలపై నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తానని ఈసందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇక, కిమ్ ప్రారంభించిన యుద్ధ నౌకను గురించి



దక్షిణ కొరియా ఇప్పటివరకు ఏ ప్రకటనా చేయలేదు. కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో కిమ్ చర్య ఆందోళన కలిగిస్తోంది. 2019లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, కిమ్ భేటీ అయ్యారు. ఆ సమయంలో అణ్వాయుధాలు వదిలే విషయంలో జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసింది. దీంతో వీరి మధ్య దూరం పెరిగింది. బైడెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అది మరింత ముదిరింది. ఈక్రమంలో ఇటీవల అగ్రరాజ్యంపై కిమ్ వైఖరి కఠినంగా మారింది. ట్రంప్‌తో ఎలాంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. కిమ్‌తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. కిమ్ ఒక న్యూక్లియర్ పవర్ అని కొనియాడారు.

మరోవైపు.. దక్షిణ కొరియా-అమెరికా సైనిక విన్యాసాలు, ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాలతో కొరియా ద్వీపకల్పంలో నిత్యం ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. ద.కొరియా-యూఎస్ సైనిక విన్యాసాలను తమపై దాడికి సన్నాహంగా కిమ్ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల ద.కొరియాలోని బుసాన్ పోర్ట్‌లో అమెరికాకు చెందిన విమాన వాహక నౌకను మోహరించారు. ఇది కిమ్ ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. ఈక్రమంలోనే కిమ్ సోదరి కిమ్ యో జోంగ్ అగ్రరాజ్యం రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని హెచ్చరికలు చేశారు.

# ఇద్దరూ మాట్లాడుకున్నారు!

- **పోప్ అంత్యక్రియలకు హాజరైన ట్రంప్, జెలెన్ స్కీ భేటీ**
- **యుద్ధం ముగింపుపై సానుకూల చర్చలేనన్న ఇరువర్గాలు**


వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్రకు హాజరైన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమైనట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు.. ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాలపై వారు చర్చించారని, ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి. అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత మళ్లీ కలవడం ఇదే. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ స్పందిస్తూ.. కార్యక్రమంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని.. అంతకుమించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు.

శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్ క్రిమియా రష్యాతోనే ఉంటుందన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్ స్కీ సహా ప్రతి ఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్ స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేలమంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

# పంజాబ్, కేకేఆర్ మ్యాచ్ వర్షార్పణం

- తొలుత బ్యాటింగ్‌లో పంజాబ్ 201 పరుగుల భారీ స్కోరు
- అర్ధసెంచరీలతో చెలరేగిన ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్
- కోల్‌కతా ఇన్నింగ్స్‌లో తొలిఓవర్ కాగానే మొదలైన వర్షం
- ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్ రద్దు చేసిన అంపైర్లు
- ఇరు జట్లకూ చెరో పాయింట్


ప్రభ్‌సిమ్రన్(83)


ప్రియాంశ్ (69)

పంజాబ్ ఆశలపై వరుణుడు నీళ్లు జల్లాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ భారీస్కోరు చేసి విజయంపై ధీమాగా ఉన్న సమయంలో వర్షం వల్ల మ్యాచ్ రద్దయింది. కోల్‌కతా నైట్ రైజర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా అర్ధంతరంగా నిలిచిపోయింది. 202 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదనకు దిగిన కోల్‌కలా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో తొలి ఓవర్ పూర్తికాగానే వర్షం మొదలయింది. కొంతసేపటి తరువాత తగ్గినట్లే కనిపించిన వర్షం తిరిగి మొదలవటంతో రాత్రి 11 గంటల సమయంలో మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి కేకేఆర్ వికెట్లేమీ కోల్పోకుండా ఏడు పరుగులు చేసింది.

టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (83, 49 బంతుల్లో, 6 ఫోర్లు, 6 సిక్సులు ), ప్రియాంశ్ ఆర్య (69, 35 బంతుల్లో, 8 ఫోర్లు, 4సిక్సులు) అద్భుతంగా రాణించడంతో పంజాబ్ జట్టు భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. కోల్‌కతా బౌలర్లందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

ఓపెనర్లు తొలి వికెట్‌కు 120 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇద్దరూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. వీరి భారీ భాగస్వామ్యాన్ని 12వ ఓవర్‌లో ఆండ్రూ రస్సెల్ విడదీశాడు. ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేశాడు. ఇక, సెంచరీకు చేరువ అవుతున్న ప్రభ్‌సిమ్రన్‌ను 15వ ఓవర్‌లో వైభవ్ అరోరా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత కాసేపటికే మ్యాక్స్‌వెల్ (7)ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేశాడు. చివర్లో శ్రేయస్ అయ్యర్ (25, 16 బంతుల్లో) కీలక పరుగులు చేశాడు. 14 ఓవర్లకు వికెట్ నష్టానికి 158 పరుగులు చేసిన పంజాబ్ ఆ తరువాత వేగంగా పరుగులు చేయలేకపోయింది. చివర్లో కోల్‌కతా బౌలర్లు పుంజుకుని పంజాబ్‌ను కట్టడి చేశారు. ఓపెనర్లు అద్భుతమైన పునాది వేసినా చివరి ఆరు ఓవర్లలో వికెట్లు చేతిలో ఉంచుకుని కూడా పంజాబ్ కేవలం 43 పరుగులు మాత్రమే చేయగలిగింది. మ్యాక్స్‌వెల్ (7, 8 బంతుల్లో) మార్కో యాన్సెన్ (3, 8 బంతుల్లో) విఫలమయ్యారు. పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా రెండు వికెట్లు తీశాడు. వరుణ్ చక్రవర్తి, ఆండ్రూ రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు.

## మా బ్యాటింగ్ బాగాలేదు: ధోనీ



ఈ సారా ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్‌పై కెప్టెన్ ఎంఎస్ ధోనీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. శుక్రవారం హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో తమ జట్టు పరాజయంపై ధోనీ మాట్లాడుతూ చెన్నై బ్యాటర్ల తీరు సరిగా లేదంటూ నిర్మొహమాటంగా చెప్పాడు. మ్యాచ్ తరువాత మీడియాతో మాట్లాడుతూ జట్టు బ్యాటర్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. వికెట్లను త్వరగా కోల్పోయాము. వాస్తవానికి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ బ్యాటింగ్‌కు సహకరించింది. ఇలాంటి పరిస్థితుల్లో 155 స్కోరు చేయడం ఎంత మాత్రం సమర్ధనీయం కాదు. 8 - 10 ఒవర్ల మధ్య పిచ్ స్వభావంలో మార్పు వచ్చింది. అయినా ఇది కూడా అంత ఇబ్బందికరంగా ఏమీ లేదు. మరిన్ని పరుగులు స్కోర్ చేసి ఉంటే బాగుండేది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో మేము కాస్త మెరుగైన ప్రదర్శనే చేశాము. స్పిన్నర్లు నాణ్యమైన బౌలింగ్ చేశారు. కొంత వరకూ ప్రత్యర్థి బ్యాటర్లను నిలువరించారు. అయితే, మేము మరో 20 పరుగులు అదనంగా చేసుంటే బాగుండదని ధోనీ వ్యాఖ్యానించాడు. మా జట్టులో బ్రెవిస్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మిడిల్ ఓవర్స్‌లో కూడా బ్యాటర్లు ఇలాంటి ప్రదర్శన ఇచ్చి ఉంటే బాగుండేది. స్పిన్నర్లు వచ్చాక మేము కాస్త తడబడ్డాం. వాస్తవానికి ఆ సమయంలోనే బ్యాటర్లు దూకుడుగా ఆడాలి. పట్టు ఉన్న చోట పెద్ద షాట్స్‌కు ప్రయత్నించాలి. కానీ ఇక్కడే మా జట్టు పరిస్థితి కాస్త నిరాశాజనకంగా ఉంది. ప్రత్యర్థి జట్టు స్పిన్నర్లను సరిగా ఆడలేకపోయామని ధోనీ అంగీకరించాడు. ఇలాంటి టోర్నీల్లో.. జట్టులో చిన్న చిన్న లోపాలు ఉంటే సరిచేసుకోవచ్చు. కానీ మెజారిటీ క్రీడాకారులు సరిగా ఆడకపోతే సమస్యగా మారుతుంది. ప్రతిసారీ 200 పరుగులు చేయాలని కాదు కానీ.. పరిస్థితులను సరిగా అంచనా వేసుకుని పరుగులు రాబట్టాలన్నాడు. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ లైనప్‌లో మార్పులతో బరిలోకి దిగినా చెన్నై పరాజయాన్ని మూట గట్టుకోవాల్సి వచ్చింది. బ్రెవిన్ మినహా మిగతా వారందరూ నిరాశ పరచడంతో జట్టుకు శుభారంభం దక్కక చివరకు ఘోర ఓటమని చవి చూసి ప్లే ఆఫ్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించింది.

## ఎవరితోనూ ప్రేమలో లేను: గిల్

యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తక్కువ సమయంలోనే క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలోనూ కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లోనూ అదరగొడుతూ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా ఎంపికై ఆ జట్టును విజయవంతంగా నడిపిస్తున్నాడు. అయితే వ్యక్తిగత జీవితంలో రిలేషన్‌షిప్స్‌పై ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న గిల్ ఎట్టకేలకు వాటిపై క్లారిటీ ఇచ్చాడు. సారా టెండూల్కర్, సారా అలీ ఖాన్ నుంచి.. మరియా అరోయోగ్, రిధిమా పండిట్ వరకు చాలా మంది సెలెబ్రిటీస్‌తో గిల్ లవ్‌లో ఉన్నట్లు పుకార్లు వచ్చాయి. మొత్తానికి ఈ విషయంపై అతడు స్పష్టత ఇచ్చాడు. తాజాగా ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన గిల్.. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని స్పష్టం చేశాడు. 3 ఏళ్లుగా సింగిల్‌గానే ఉంటున్నానని చెప్పుకొచ్చాడు. ఫలానా అమ్మాయితో తాను డేటంగ్ చేస్తున్నానని చాలా రూమర్లు వచ్చాయని.. వాటిని అస్సలు నమ్మొద్దన్నాడు. తాను ఏ అమ్మాయినీ ప్రేమించడం లేదని క్లారిటీ ఇచ్చాడు. ఇప్పుడు తన ఫోకస్ మొత్తం ప్రొఫెషనల్ లైఫ్ మీదే ఉందని.. క్రికెట్‌లో మరింతగా రాణించడంపై దృష్టి పెట్టానని గిల్ వివరించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, గౌతం గంభీర్, ఆశిష్ నెహ్రా, యువరాజ్ సింగ్ లాంటి దిగ్గజాలతో ట్రావెల్ చేయడం సంతోషంగా ఉందన్నాడు. కెరీర్‌కు సంబంధించిన ప్రతి విషయంలోనూ వాళ్లు తనకు అండగా ఉంటున్నారని వ్యాఖ్యానించాడు.



## ఐసీసీ టోర్నమెంట్లు సహా...
## పాక్‌తో ఎలాంటి క్రికెట్ ఆడకూడదు: గంగూలీ



పాకిస్థాన్‌తో అన్ని స్థాయిల్లోనూ క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. 2008 తర్వాత పాకిస్థాన్‌కు టీమిండియా వెళ్లని సంగతి తెలిసిందే. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక్ష సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం ఐసీసీ టోర్నమెంట్లలో తటస్థ వేదికల్లోనే రెండు జట్లు తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం ఐసీసీ టోర్నమెంట్లు సహా పాకిస్థాన్‌తో భారత్ ఏ విధమైన క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి. వీటికి సౌరవ్ గంగూలీ మద్దతు తెలిపాడు. ఇక నుంచి పాక్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలి. అది జరిగి తీరాలి. తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని గంగూలీ స్పష్టం చేశాడు.

### ఉగ్రదాడిపై స్పందించని పాక్ క్రికెటర్లు

కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తుంటే. డానిష్ కనేరియా మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్‌పై పాకిస్థాన్ క్రికెటర్లు అవాకులు చవాకులు పేలిన సంగతి తెలిసిందే. అసలు టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలే చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు. ఆ దేశ ప్రభుత్వంలా 'తమకేమీ సంబంధం' లేనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం.

## మాల్దీవులకు ఎస్ఆర్‌హెచ్ ఆటగాళ్లు



తరువాతి మ్యాచ్‌కు వారం రోజుల వ్యవధి దొరకడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీం రిఫ్రెష్ అయ్యేందుకు మాల్దీవులకు బయలుదేరింది. గత సీజన్‌లో అద్భుతంగా రాణించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) టీమ్ ఈ ఏడాది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. శుక్రవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవగా, సన్‌రైజర్స్ అవకాశాలు మాత్రం ఇంకా సజీవంగానే ఉన్నాయి. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలో మిగిలిన 5 మ్యాచ్‌ల్లోనూ మంచి రన్‌రేట్‌తో గెలవాలి. ప్యాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టు లీగ్ దశలో 8 విజయాలు సాధించినట్లయితే 16 పాయింట్లు లభిస్తాయి. దాంతో టాప్-4లో నిలిచి ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంది. అయితే అది ఇతర జట్ల విజయాలు, నెట్‌రన్‌రేట్ మీద కూడా ఆధారపడి ఉంటుంది. వీటన్నింటినీ పక్కన పెట్టి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు సేద తీరేందుకు మాల్దీవులకు వెళ్లారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడాల్సిన తర్వాతి మ్యాచ్‌కు ముందు దాదాపు వారం రోజుల పాటు విశ్రాంతి దొరికింది. దీంతో సన్‌రైజర్స్ టీమ్ మాల్దీవులకు బయల్దేరింది.




# అది.. అనుకోకుండా జరిగింది

బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం 'డాకు మహరాజ్'. ఇందులో నటించి ప్రేక్షకులను అలరించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన పోస్టర్‌పై ఊర్వశీ రౌతేలా ఫొటో లేకపోవడం అప్పట్లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా ఊర్వశీ స్పందించారు. ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ తమ టీముకు సారీ చెప్పిందన్నారు. "ఒరిజినల్ రిలీజ్ పోస్టర్‌లోవున్న నా ఫొటోని తొలగించి నెట్‌ఫ్లిక్స్ అదే పోస్టర్ షేర్ చేసింది. కావాలనే అలా చేసిందని అందరూ అనుకున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. అనుకోకుండా జరిగింది.ఆటీటీ సంస్థ తప్పు గ్రహించి.. మాకు సారీ చెప్పింది. ఆ తర్వాత నా ఫొటోలతో ఉన్న కొత్త పోస్టర్లను షేర్ చేసింది. కాకపోతే, తొలిసారి షేర్ చేసిన పోస్టర్‌లో నా ఫొటో లేకపోవడంపై అభిమానులు ఆగ్రహానికి గురయ్యారు" అని ఆమె వెల్లడించారు. యాక్షన్ డ్రామా ఫిల్మ్ గా 'డాకు మహరాజ్' తెరకెక్కింది. బాబీ దర్శకుడు. సంక్రాంతి కానుకగా ఇది విడుదలై బాక్సాఫీస్ వద్ద ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. ఇందులో పోలీస్ పాత్రలో కనిపించారు ఊర్వశీ రౌతేలా.

## బ్లో అప్

నభా నటేష్



# బన్నీ సరసన మృణాల్?



కథానాయకుడు అల్లు అర్జున్ త్వరలో తన కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఆయన నటిస్తున్న ఈ 22వ సినిమాకి అట్లీ దర్శకుడు. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఇందులో కథ రీత్యా ముగ్గురు కథానాయికలు కనిపించనున్నట్లు తెలుస్తోంది. కాగా, అందులో ఓ పాత్ర కోసం మృణాల్ ఠాకూరును రంగంలోకి దించనున్నారని సమాచారం. ఇప్పటికే ఆమెతో కథ చర్చలు పూర్తయ్యాయని.. ఇటీవలే తను లుక్ టెస్ట్‌లోనూ పాల్గొందని తెలుస్తోంది. మరోవైపు మిగిలిన ఇద్దరు నాయికా పాత్రల కోసం జాన్వీకపూర్, దీపికా పదుకొణె పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే జాన్వీతో చర్చలు పూర్తయ్యాయని.. దీపికతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. విజువల్ ఎఫెక్టుకు ప్రాధాన్యమున్న కథతో రూపొందుతున్న చిత్రమిది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ కాన్సెప్ట్ ఈ కథలో మిళితమై ఉండనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇది ఈ ఏడాది ద్వితీయార్ధంలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# జార్జియాలో తాండవం షూట్

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2:తాండవం'. 14రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట,గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. సంయుక్తా కథానాయిక. ఆది పినిశెట్టి,జగపతిబాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న సినిమా తదుపరి షెడ్యూల్‌ను జార్జియాలో ప్రారంభించుకోనుంది. ఈ మేరకు దర్శకుడు బోయపాటి అక్కడ అద్భుతమైన ప్రదేశాలకోసం ప్రస్తుతం రెక్కీలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆయన పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం వెల్లడించింది. ఈ జార్జియా షెడ్యూల్లో బాలకృష్ణతో పాటూ మిగిలిన ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారు.ఇది మే తొలి వారాంతం మొదలయ్యే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిఉన్న మాస్‌యాక్షన్ చిత్రమిది.బాలయ్య ఇందులో రెండు శక్తిమంతమైన పాత్రల్లో కనువిందు చేయనున్నారు. ఇది దసరా సందర్భంగా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది.

# అల్లుకు.. మళ్లీ గిఫ్టిచ్చాడు



అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ... ఇద్దరికీ ఆడియన్స్‌లో ఉన్న క్రేజ్ తెలిసిందే. వీరిద్దరూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు తమ అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ గిఫ్ట్ పంపారు. తాజాగా ఈ హీరో తన రౌడీ బ్రాండ్ స్టోర్ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లు, పిల్లల కోసం కొన్ని బర్గర్లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ "మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్" అని తన స్టోరీలో పోస్ట్ పెట్టారు. గతంలోనూ అల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్ పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో కూడిన టీ షర్టులను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు" అని బన్నీ పేర్కొన్నారు. "లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయి" అని విజయ్ రిప్లై ఇచ్చారు. ఇక ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా ఓ భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోంది. దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో స్పై థ్రిల్లర్‌గా రూపొందుతోంది.

## లైఫ్‌లో అదీ చూశా..

# ఇదీ చూశా



కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది నటి శ్రుతి హాసన్. సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తానెప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని చెప్పే శ్రుతి.. ఇండస్ట్రీకి రావడానికి ముందే చాలా విషయాలు తెలుసుకున్నానంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన చిన్ననాటి విషయాలు పంచుకుంటూ.. తల్లి దండ్రులు విడాకులు తీసుకోవడమే తనకొక జీవితపాఠం అంటారు. "నేను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్నజీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నైనుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్‌కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాలజీవితాలూ చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నా. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను.నాకంటూ ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను" అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక 2004లో విడిపోయారు.

# బాలీవుడ్‌కు అంత గట్స్ ఉన్నాయా?

ఇటీవల నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై సంచలనం సృష్టించింది వెబ్‌సిరీస్ 'అడాలెన్స్'. ప్రతి ఎపిసోడ్‌ను సింగిల్ టేక్‌లో రూపొందించి అందరినీ మేకర్స్ ఆకట్టుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ సొంతం చేసుకున్న ఈ సిరీస్ గురించి బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ మాట్లాడారు. ఇలాంటి కథను తెరకెక్కించే



ధైర్యం బాలీవుడ్ చేయలేదన్నారు. "అడాలెన్స్' దాని కథపరంగా సూపర్ హిట్ అయింది. అలాంటి కథను రూపొందిద్దామని బాలీవుడ్‌లో ఎవరినైనా సంప్రదిస్తే వారు మనల్ని పిచ్చోళ్లలా చూస్తారు. ఎందుకంటే హిందీ పరిశ్రమ కొత్తదనాన్ని మర్చిపోయింది. రిస్క్ తీసుకోవడం మానేసింది. ఎంత సృజనాత్మకంగా ఉన్నప్పటికీ ఒకరకమైన కంటెంట్‌ను రూపొందించడానికి భయపడుతోంది. సోషల్ మీడియా వినియోగంవల్ల కలిగే ప్రమాదాలను 'అడాలెసెన్స్'లో అద్భుతంగా చూపించారు. నాలుగు ఎపిసోడ్‌లను ఒక్కో దాన్ని ఒకే టేక్‌లో చిత్రీకరించి ఆశ్చర్యపరిచారు. ఇదే విషయాన్ని బాలీవుడ్ చిత్ర నిర్మాతలకు చెబితే.. 'ఎపిసోడ్ చిత్రీకరణ మధ్యలో ఏదైనా తప్పు జరిగితే.. మళ్లీ మొదటి నుంచి తీయాలి.. బడ్జెట్ ఎంత అవుతుందో తెలుసా' అంటారు. ఇలాంటివి రూపొందించాలంటే ధైర్యం కావాలి" అని వ్యాఖ్యానించారు.